జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
NEWS IS RIGHT
https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 305 విశాఖపట్నం ఆదివారం 02 జులై 2023 8 పేజీలు వెల : 5.00






## కమలదళానికి...
# పొత్తులు తప్పనిసరా..?
## ఎన్డీయే కూటమిలోకి రీ-ఎంట్రీ ఇచ్చే పాత మిత్రులు ఎవరు?

ప్రజాస్వామ్య రాజకీయాల్లో ఎన్నికలు యుద్ధానికి ఏమాత్రం తీసిపోవు. యుద్ధాల్లో గెలవాలంటే ఎలాంటి వ్యూహాలు అవసరమో.. ఎన్నికల్లో గెలుపు కోసం రాజకీయ పార్టీలు దాదాపు అలాంటి వ్యూహాలనే అనుసరిస్తుంటాయి. వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల కోసం అధికార, ప్రతిపక్షాలు ఇదే తరహాలో వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. ఎవరికి వారు సర్వేలు జరిపించుకుని ప్రజానాడి పసిగట్టే ప్రయత్నం చేస్తున్నాయి. వివిధ సర్వేల అంచనాలను బట్టి చూస్తే ఇప్పటికీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే జనాదరణ ఎక్కువగా ఉందని తెలుస్తోంది. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు కూడా గ్రహించాయి. ఎవరికివారుగా విడివిడిగా పోటీ చేస్తే మోదీని గద్దె దించలేమని తెలుసుకున్న ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో బిహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ నేతృత్వంలో పాట్నాలో ప్రతిపక్షాల తొలి భేటీ జరిగింది. దేశవ్యాప్తంగా కనీసం 450 స్థానాల్లో బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల తరఫున ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దించాలని, తద్వారా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూడాలన్న ప్రతిపాదన తెరపైకి తెచ్చాయి. ప్రతిపక్ష కూటమిలో ఉన్న అనేక రాజకీయ పార్టీలు క్షేత్రస్థాయిలో వివిధ రాష్ట్రాల్లో ముఖాముఖి తలపడుతున్న పరిస్థితి ఉన్నప్పటికీ వేదికపై మాత్రం చేతులు కలిపాయి. మొత్తంగా బలీయమైన శక్తిగా కనిపిస్తున్న మోదీ-షా సారథ్యంలోని భారతీయ జనతా పార్టీని ఓడించడం అంత సులభం కాదని తమ చర్యల ద్వారా ప్రతిపక్షాలు చెప్పకనే చెబుతున్నాయి. ప్రతిపక్షాల అంచనాలు, వ్యూహాలు, ప్రయత్నాలు సరే.. మరి అధికారపక్షం ఏం చేయబోతోంది అన్నదే ఆసక్తికరంగా మారింది. మధ్యప్రదేశ్‌లో ఈ మధ్య ఓ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు ఏకం కావడానికి చేస్తున్న ప్రయత్నాలపై ప్రధాని మోదీ వ్యాఖ్యానిస్తూ.. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా భారీ విజయం సాధిస్తుందని విపక్ష శ్రేణులు భయపడుతున్నాయని అన్నారు. అధికారంలో ఉన్న ఎవరైనా సరే తదుపరి రాబోయేది కూడా తమ సర్కారే అని చెప్పడం అసాధారణమేమీ కాదు. బలమైన ప్రధానిగా ప్రపంచవ్యాప్తంగా పేరొందిన మోదీ మరోసారి అధికారంలోకి వచ్చే సంభావ్యత 50 శాతం కంటే ఎక్కువగానే ఉన్నందున 2024లో గెలుపొంది హ్యాట్రిక్ విజయాన్ని అందుకుంటామన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేస్తున్నారు. మోదీ సారథ్యంలో 2014, 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన బలాన్ని సొంతంగానే సాధించింది. 1980లో బీజేపీ ఏర్పాటైన తర్వాత పార్టీ సొంతంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే సంఖ్య సాధించడం ఇదే తొలిసారి. మోదీ నాయకత్వానికి ముందు అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో బీజేపీ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే అప్పుడు పార్టీ సొంతంగా మెజారిటీ సాధించలేకపోవడంతో మిత్రపక్షాలతో కలిపి నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ (ఎన్డీఏ) పేరుతో ఓ కూటమిని ఏర్పాటు చేసి సంకీర్ణ ప్రభుత్వాన్ని 2004 వరకు నడిపింది. మోదీ హయాంలో బీజేపీ సొంతంగానే మెజారిటీ సాధించినప్పటికీ ఎన్నికలకు ముందు పొత్తులు పెట్టుకున్న పార్టీలతో కలిపే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

# రాష్ట్ర వ్యాప్తంగా 'జగనన్న సురక్ష' ప్రారంభం

అమరావతి : రాష్ట్ర వ్యాప్తంగా ' జగనన్న సురక్ష ' కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ప్రజల వినతులను పరిష్కరించడం, అర్హులందరికీ వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చే లక్ష్యంతో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి అనుబంధంగా చేపట్టిన 'జగనన్న సురక్ష' ద్వారా నేటి నుంచి సచివాలయాల వారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లను ప్రజాప్రతినిధులు పంపిణీ చేస్తున్నారు.

**జూలై 1వ తేదీ నుంచి 31 వరకు...**

జగనన్న సురక్ష కార్యక్రమం కింద జూలై 1వ తేదీ నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల వద్ద నెల రోజుల పాటు నిర్దేశిత తేదీల్లో ప్రత్యేక క్యాంపుల నిర్వహణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.




సచివాలయాల వద్ద మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రత్యేక క్యాంపులలో అందే వినతులను అత్యంత వేగంగా పరిష్కరించే లక్ష్యంతో ఏడు రోజుల ముందే దరఖాస్తులను స్వీకరించడంతోపాటు టోకెన్లను కూడా జారీ చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం వరకు 9.48 లక్షల టోకెన్లు జారీ కాగా 6.77 లక్షల వినతుల వివరాలను సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు కంప్యూటర్లలో నమోదు చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. అప్పటికప్పుడే పరిష్కారానికి అవకాశం ఉన్న 2.65 లక్షల వినతులకు సంబంధించి క్యాంపు నిర్వహణకు ముందే అధికారుల స్థాయిలో ఆమోద ప్రక్రియ పూర్తయ్యాయి.

**తొలిరోజు 1,306 సచివాలయాల పరిధిలో క్యాంపులు...**

తొలిరోజు జూలై 1వ తేదీన 1,306 సచివాలయాల పరిధిలో క్యాంపులు జరగనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. దీనికి సంబంధించి ఆయా సచివాలయాల పరిధిలోని వలంటీర్లు జూన్ 24వ తేదీనే ఇంటింటికీ వెళ్లి క్యాంపుల సమాచారాన్ని తెలియజేయడంతో పాటు ఆయా కుటుంబాల నుంచి వ్యక్తిగత వినతుల వివరాలను సేకరించారు. తొలిరోజు క్యాంపులకు సంబంధించి 14,29,051 కుటుంబాలకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ శుక్రవారం ఎస్ఎంఎస్ రూపంలో కూడా సమాచారాన్ని పంపింది. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ప్రత్యేక క్యాంపులకు సంబంధించి 11 రకాల ప్రధాన ధ్రువీకరణ పత్రాల జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలను వసూలు చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే.

## ఈనెల 20 నుండి
# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



న్యూఢిల్లీ : ఈనెల 20 నుండి ఆగష్టు 11 వ తేదీ వరకు పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరుగుతాయని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. కొత్త పార్లమెంట్ భవనంలోనే మాన్‌సూన్ సెషన్ జరగనుంది. ఈ సమావేశాల్లో ఢిల్లీ ఆర్డినెన్సు, జాతీయ పరిశోధన ఫౌండేషన్, ఉమ్మడి పౌరస్మృతి బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

**ప్రహ్లాద్ జోషి ట్వీట్....**

" పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20 నుంచి మొదలవుతాయి. ఆగస్టు 11వ తేదీ వరకూ కొనసాగుతాయి. ఈ సమావేశాల్లో ప్రతిపక్షాలు సభ సజావుగా సాగేలా చూస్తారని ఆశిస్తున్నాను. ఫలవంతమైన చర్చలు జరపాలని కోరుకుంటున్నాను " అని ప్రహ్లాద్ జోషి అధికారిక ట్వీట్ చేశారు.



## డాక్టర్లందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు: మోడీ

న్యూఢిల్లీ : డాక్టర్ల దినోత్సవం (జూలై 1వ తేదీ) సందర్భంగా ప్రధాని మోడీ తన ట్వీట్‌లో డాక్టర్లందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ట్వీట్‌లో 'డాక్టర్స్ డే సందర్భంగా మొత్తం వైద్యుల సంఘానికి నా ప్రగాఢ కృతజ్ఞతలు. మహమ్మారి సమయంలో వైద్యులు ధైర్యానికి, నిస్వార్థతకు, స్థితిస్థాపకతకు ఉదాహరణగా నిలిచారు. వారి అంకిత భావం వైద్యం కంటే మించినది. ఇది సమాజానికి ఆశ, బలాన్ని ఇస్తుంది' అని పేర్కొన్నారు. కాగా, ప్రముఖ వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ నాయకుడు అయిన డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతి సందర్భంగా డాక్టర్ల దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటారు.

## సోనియాగాంధీ నివాసంలో
# పార్లమెంటరీ స్ట్రాటజీ గ్రూప్ సమావేశం



న్యూఢిల్లీ: కేంద్ర పౌర స్మృతిపై పార్లమెంటరీ స్థాయీ సంఘం జూలై 3న సమావేశం కానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్లమెంటరీ స్ట్రాటజీ గ్రూప్ శనివారం సమావేశమవుతోంది. ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ నివాసమైన 10 జనపథ్‌లో సమావేశం కానున్నారు. యూసీసీపై చర్చలో పార్టీ ఎలాంటి వైఖరి తీసుకోవాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జూలై 3న సమావేశానికి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్సెస్, లా అండ్ జస్టిస్) పిలుపునిచ్చింది. యూసీసీపై సంబంధిత భాగస్వాములందరితోనూ స్టాండింగ్ కమిటీ చర్చించనుంది. బీజేపీ రాజ్యసభ ఎంపీ సుశీల్ మోదీ సారథ్యంలోని కమిటీ ఇందులోని 31 మంది ఎంపీలు, సభ్యులను తమతమ అభిప్రాయాలను తెలియజేయాల్సిందిగా కోరింది. యూసీసీపై ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్చ లేవదీశారు. రెండు వేర్వేరు చట్టాలతో దేశం ఎలా మనుగడ సాధించగలుగుతుందని ఆయన ప్రశ్నించారు. భారత రాజ్యాంగం సమానహక్కుల గురించి చెబుతుందని, సుప్రీంకోర్టు సైతం యూసీసీ అమలు చేయాలని చెబుతోందని, అయితే ఈ వ్యక్తులు (విపక్షాలు) మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారంటూ మోదీ విమర్శించారు. ప్రధానమంత్రి ప్రకటనతో యూసీసీ అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ప్రధాని యూసీసీ అంశాన్ని లేవనెత్తిట్టు విపక్షాలు విమర్శలు గుప్పించాయి. ప్రధాన సమస్యలైన ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, మణిపూర్‌లో పరిస్థితి వంటి అంశాల నుంచి ప్రజలు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించింది. యూసీసీ అమలుతో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ వ్యాఖ్యానించారు. హిందూ-ముస్లిం డైనమిక్స్‌పై మాత్రమే ఎందుకు దృష్టిసారిస్తున్నారని, తమ రాష్ట్రంలోని గిరిజన జనాభాను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. మతం కోణంలో నుంచి సమాజాన్ని రెండుగా చీల్చేందుకు ఉద్దేశపూర్వకంగానే బీజేపీ యూసీసీ చర్చ లేవనెత్తినట్టు కేరళ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాల విమర్శించారు. కాగా, తాము అధికారంలోకి వస్తే యూసీసీని అమలు చేస్తామని 2019 లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో బీజేపీ ప్రకటించింది.



## మనం మైనార్టీల బంధువు.. జగనన్న తోనే మైనారిటీలు

**షేక్ గౌస్ మొహిద్దిన్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్**



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం మా సంక్షేమానికి కృషి చేస్తూ,మాకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్న తోనే తాము ఉంటామని ముస్లిం మైనారిటీ సోదరులు ముక్తకంఠంతో నినదిస్తున్నారని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దిన్ అన్నారు.హర్ దిల్ మే వైఎస్ఆర్-హమ్ సబ్ జగన్ కే సాత్ కార్యక్రమంలో శనివారం విజయవాడ చిట్టినగర్,ఐజాక్ వీధిలో గల మజీదే హుస్సేని వద్ద గౌస్ మొహిద్దిన్ స్థానిక ముస్లిం పెద్దలలో,మసీదు బాధ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మసీదు ఇమామ్,మౌసన్ల జీతాల విషయంపై మాట్లాడిన అనంతరం గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు మైనారిటీలకు ఏ రాష్ట్రంలోనూ అమలు జరగటం లేదని అన్నారు.దివంగత వైఎస్ఆర్ హయాంలో మైనారిటీల సంక్షేమం విషయంలో రెండడుగులు ముందుకు వేస్తే,నేటి వైఎస్ జగన్. ప్రభుత్వం పదిఅడుగులు ముందుకు వేసి మైనారిటీల జీవితాలలో వెలుగులు నింపుతోందనికొనియాడారు.మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి కి,మైనారిటీల పక్షపాతి,స్థానిక శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు కి అండగా నిలవాలని కోరారు.మైనారిటీ సంక్షేమ కరపత్రాలను వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గోదావరి గంగ,గోదావరి బాబు,డివిజన్ అధ్యక్షుడు కురాకుల నాగ తో పాటు మైనారిటీ నాయకులు షేక్ బాజీ షహీద్,షేక్ బడేమియా,ఎండి ఇక్బాల్,షేక్ యాసిన్ మసీదు ప్రెసిడెంట్ ఎండి. రఫీ,సెక్రెటరీ ఎండి యూనుస్,షేక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిత్రాలను కాంట్రాక్టు లోకి మార్చి కేడర్ తో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలి



ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మిత్ర దళిత అసోసియేషన్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ గారికి మెయిల్ ద్వారా ఆరోగ్య మిత్ర సమస్యలను తెలియజేయడం జరిగినది. పేదలపాలిటీ పెన్నిధి, ఆరోగ్య శ్రీ ప్రధాత, దివంగతనేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారి మానస పుత్రిక అయిన పథకము నందు గత 16 సంవత్సరాలుగా ఆరోగ్యమిత్రలుగా పనిచేయుచున్నాము. ఆరోగ్య ప్రపంచస్థాయిలో నిలబడటానికి ప్రధాన భూమిక పోషించింది ఆరోగ్యమిత్రలే ఆరోగ్యశ్రీ పథకంలో ఇంతలా కష్టపడుతున్న ఆరోగ్య మిత్రుల జీవితాల్లో వెతుకు దళ లేదు. కారణం జీతాల పెరుగుదల లేక దుర్భర జీవితాన్ని గడుపుచున్నారు. కాబట్టి మా యందు దయవుంచి క్రింది మా యొక్క డిమాండ్స్ ను నెరవేర్చగలరని విన్నవించి వేడుకొనుచున్నాము

మా యొక్క డిమాండ్స్

1. ఆరోగ్య మిత్రులను కాంట్రాక్టు లోకి మార్చి పర్మినెంట్ చేయాలి
2. ఆరోగ్య మిత్రులకు హెచ్ఆర్ పాలసీ అమలు పరచాలి
3. గ్రూప్-3 లోని సీనియర్ అసిస్టెంట్ క్యాడర్ కల్పించాలి
4. మెడికల్ డిపార్ట్మెంట్లో లాగా మెడికల్ లీవ్స్ ఇవ్వాలి
5. ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజ్ కల్పించాలి
6. ఆరోగ్యశ్రీ పథకంలో పని చేస్తున్న ఆరోగ్య మిత్ర కుటుంబాలకు EHS కార్డ్స్ మంజూరు చేయాలి
7. అన్ని డిపార్ట్మెంట్ లో లాగా చిత్రాలకి కూడా ప్రమోషన్లు కల్పించాలి

రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర అధ్యక్షుడు మెయిల్ ద్వారా పంపించిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్శనం రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి కాకాని అప్పారావు వారి లెటర్ హెడ్ మీద ఆరోగ్య మిత్ర సమస్యలను పంపించారు

## బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కో కన్వీనర్ గా కోటయ్యగారి మల్లికార్జున మూర్తి

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సోము వీర్రాజు ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు న్యాయవాది కోట య్య గారి మల్లి కార్జున మూర్తిని బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కో కన్వీనర్ గా నియమించినట్లు రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పి.వి ప్రతాప్ రెడ్డి తెలియజేశారు. ఈ ఆదేశాలు తక్షణం అమలులోకి వస్తాయని, కోటయ్యగారి మల్లికార్జున మూర్తి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.


## డాక్యుమెంటు పోయినది

వేగివాడ గ్రామం పెదవేగి మండలం పశ్చిమగోదావరి జిల్లా కాపురస్తులు చిగురుపల్లి యోహాను తండ్రి ఏసురత్నం సంబంధించిన ఇంటి ఒరిజినల్ డాక్యుమెంటు,డోర్ నంబర్ 1-108.వేగివాడ గ్రామం నుండి పెదవేగి మండల కేంద్రం జిరాక్స్ కాపీలు తీయించుకొను నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యములో పోయినది. పోయిన ఒరిజినల్ డాక్యుమెంట్ కామవరపు కోట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ చేయబడిన రిజిస్టర్ నెంబర్ :1418/2005. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. తగిన పారితోషకము ఇవ్వబడును మా ఫోన్ నెంబర్:8340030306,, 9493364605.

ఇట్లు

చిగురువల్లి యోహాను తండ్రి ఏసురత్నం.


## కొమరిక వెంకటేశ్వర్లు సేవలకు ఘన సత్కారం



విశాఖపట్నం 1 జూలై ప్రజా పాలన ప్రతినిధి :హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ లో డిప్యూటీ జనరల్ మేనేజర్ కొమరిక వెంకటేశ్వర్లు 40 ఏళ్ల పాటు హెచ్ పి సి ఎల్ లో వివిధ సేవలు అందించి ఉద్యోగ విరమణ సందర్భంగా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులువిశాఖ నగరంలోని ఆఫీసర్స్ క్లబ్ వేదిక మీద కొమరిక వెంకటేశ్వర్లు ని ఘనంగా సన్మానించారు. తమ అసోసియేషన్ లోని సభ్యుడు కొమరిక వెంకటేశ్వర్లు తోపాటు మరో నలుగురు కూడా ఉద్యోగ విరమణ చేశారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు వారందరినీ కూడా ఘనంగా సత్కరించారు. 1983 వ సంవత్సరంలో హెచ్పీసీఎల్ లో ఓ చిన్న ఉద్యోగంలో చేరిన కొమరిక వెంకటేశ్వర్లు అంచెంచెలుగా ఎదిగి హెచ్పిసిఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ స్థాయికి చేరారు. గత 20 ఏళ్ల నుంచి హెచ్పీసీఎల్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్కు ప్రెసిడెంట్ గా, సెక్రటరీగా కొమరిక వెంకటేశ్వర్లు సేవలందించారు. ఈ సేవలకు గాను ప్రప్రథమంగా హెచ్పిసిఎల్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఓ ఉద్యోగికి ఇంత ఘనంగా సత్కరించడం కొమరిక వెంకటేశ్వర్లు సేవలకు దక్కిన గౌరవంగా చెప్పవచ్చు . ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మరియు యాక్టివ్ మెంబర్స్ పాల్గొనగా స్నేహ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ వై సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ బ్యాంక్ చైర్మన్ మృతి బాధాకరం ఎమ్మెల్యే కోన



ప్రజాపాలన బాపట్ల రూరల్ జులై 1: బాపట్ల అర్బన్ బ్యాంక్ చైర్మన్ కొల్లి మరల సత్యనారాయణ ఆకస్మికంగా మరణించడం చాలా బాధాకరమని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. కొల్లిమరల మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో న్యాయవాదిగా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా, బాలిక పాఠశాల అధ్యక్షుడిగా, బ్యాంకు చైర్మన్ కు రెండుసార్లు ఎంపికయ్యారని చెప్పారు. ఎన్నో సేవలందించిన ఆయన నేడు మన మధ్య లేకపోవడం తీవ్ర బాధను మిగులుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు, ముప్పలనేనిశ్రీనివాసరావు, వేగేశన నరేంద్ర వర్మ రాజు, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ నరాశెట్టి ప్రకాష్ రావు,బార్ కౌన్సిల్ చైర్మన్ గంట రామారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లీలా కృష్ణ, పలువురు న్యాయవాదులు ఉన్నారు.

## పొన్నూరు పట్టణంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభం



పొన్నూరు జూలై01( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు పట్టణంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని స్థానిక 17వ సచివాలయం నందు మున్సిపల్ కమిషనర్ సీఎంఏ నయుం అహ్మద్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి వెంకటనారాయణ పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని సంక్షేమ పథకాలకు అర్హులై మిగిలిపోయి ఉన్నా వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటిలో ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకాలు అందే విధంగా సిబ్బంది పనిచేస్తారని అన్నారు. ప్రతి ఒక్కరు జగనన్న సురక్ష పథకం ద్వారా లబ్ధి చేకూర్చడంతోపాటు 11 రకాల ప్రభుత్వ సర్వీసులు ఉచితంగా అందించటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు తో పాటు మున్సిపల్ డి శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ రథసారథులు, కన్వీనర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 11 రకాల సేవలు ఉచితం: ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు జులై01(ప్రజా పలన ప్రతినిధి) : పొన్నూరు మండలం వెల్లలూరు గ్రామంలోని సచివాలయం కార్యాలయం వద్ద శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య లాంచనప్రాయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పొన్నూరు తాసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ నవరత్నాల ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జగనన్న సురక్ష ద్వారా అర్హులై ఉండి లబ్ది చేకూరని వారి కోసం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉచితంగా 11 రకాల సేవలను ప్రజలకు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందించారు. మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీపీ భవనం పద్మలీలతోపాటు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు భరోసా టీడీపీ తోనే..

### టిడిపి చీరాల నియో జకవర్గ ఇంచార్జి యం. యం. కొండయ్య



వేటపాలెం, జూలై 01, ప్రజా పాలన : రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా, తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం ఎం కొండయ్య స్పష్టం చేశారు.భవిష్యత్తుకు భరోసా పేరిట, తెలుగు దేశం పార్టీ అమలు పరచబోయే పథకాలను ప్రజలకు వివరిస్తూ, పందిళ్ళపల్లి గ్రామంలో లైబ్రరీ బజారు నుంచి చాకలి బజారు మీదుగా మార్కెట్ సెంటర్ వరకు, ప్రతి ఇంటికి కరపత్రాలు పంచుతూ, తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే, రాష్టంలో శాంతిభద్రతలను కాపాడి, ప్రజలకు శాంతి యుత వాతావరణం, రాష్ట్రాభివృద్ధి, పరిశ్రమలు, సాంకేతిక రంగాలలో, ఉపాధి చూపించగల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాత్రమే నని, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి యం.యం. కొండయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాశిక వీరభద్రయ్య, ఏసు, జంగిలి ఏడుకొండలు, కొవ్వూరి శివారెడ్డి, గుత్తి శివయ్య, కర్ణ శివ నాగ మల్లేశ్వరరావు, పేరిశెట్ల బాలచంద్ర, బొగ్గుల పార్థసారథి, గుత్తి కోటి వీరయ్య, బొడ్డు సుబ్బారావు, నక్కల రమణారావు, గజవల్లి శ్రీనివాసరావు, గుత్తి లింగమూర్తి, నాశిక వెంకటేశ్వర్లు, నాశిక మల్లేశ్వరరావు, ఉమ్మటి తాతా చార్యులు, వెంగళ భరత్, గంజి పురుషోత్తం, కోటి మోహన్, తేలప్రోలు నాగేశ్వరరావు, కౌతరపు జనార్ధనరావు, వడ్లమూడి వెంకటేష్, షేక్ రబ్బానీ,కౌతరపు నాగేశ్వరి, నర్రా తిరుపతయ్య, షేక్ ధరీషా, తోటకూర రేవంత్, బోయిన శ్రీనివాసరావు యర్రా శివ నాగ మల్లేశ్వరి, పులిపాటి శేఖర్, గుంటూరు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ అధ్యాపకునికి పి.హెచ్.డి. డిగ్రీ ప్రధానం



చీరాల,జూలై 01, ప్రజాపాలన : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగ అధ్యాపకులు గాజుల శ్రీనివాసరావుకు, కె.యల్ యూనివర్సిటీ వారు పి.హెచ్.డి డిగ్రీ ప్రధానం చేసినట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్.లక్ష్మణరావు, ప్రధానోధ్యాపకులు డాక్టర్.మొయిద వేణుగోపాలరావులు సంయుక్తంగా తెలియజేశారు. జి. శ్రీనివాసరావు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ విభాగంలో, కె.యల్ యూనివర్సిటీ డాక్టర్.వి.రాజేష్ ఆధ్వర్యంలో "న్యూరో ఇమే జింగ్ ఫర్, ది రాపిడ్ డయాగ్నోసిస్ ఆఫ్ బ్రెయిన్ ట్యూమర్, యూజింగ్ ట్రెడిషినల్ మెషీన్ లెర్నింగ్, అండ్ డీప్ లెర్నింగ్ మెథడ్స్ అనే అంశంపై, సమర్పించిన థీసిస్ కు, పి.హెచ్.డి. డిగ్రీ ని ప్రధానం చేసినట్లు, ఇ.సి.ఇ విభాగాధిపతి డాక్టర్.కె. జగదీష్ బాబు తెలిపారు.ఈ రీసెర్చ్లో తక్కువ ఖర్చుతో, త్వరిత గతిన బ్రెయిన్ ట్యూమర్లను, ప్రాధమిక స్థాయిలో ఎంత పరిణామంలో ఉందో, మెదడులో ఏ ప్రాంతంలో ఉందో,ఖచ్చితముగా నిర్ధారించి,తగు చికిత్సలను త్వరితగతిన రోగికి అందజేయవచ్చునని, డాక్టరేట్ పొందిన జి.శ్రీనివాసరావు వివరించారు. కళాశాల వివిధ విభాగాధిపతులు,అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు డాక్టర్.గాజుల శ్రీనివాసరావుకు అభినందనలు తెలియజేశారు.

## వైద్యులు దైవంతో సమానం: డాక్టర్. తాడివలస దేవరాజు




చీరాల,జూలై 01, ప్రజాపాలన : వైద్యులు దైవంతో సమానమని, వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా, మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తి గా, బాధ్యత గా భావించి, 24గంటలు ప్రజలకు వైద్యసేవ చేస్తున్న, వైద్యులను గౌరవించడం మనందరి బాధ్యత అని, శ్రీ కామాక్షి కేర్ హాస్పి టల్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో, డాక్టర్స్ డే సందర్భంగా, ప్రముఖ ఎము కల స్పెషలిస్ట్ డాక్టర్ పొందూరి కృష్ణ చైతన్యచే, కేక్ కట్ చేయించి, డాక్టర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో లాప్రోస్కోపీ సర్జన్ డాక్టర్ గవిని లక్ష్మీనారాయణ, యూరాలజిస్ట్ డాక్టర్ ఎస్వి కృష్ణారావు, డాక్టర్ తులసీరామ్, డాక్టర్ చెరుకూరి పింకీ, సీనియర్ ఆఫ్తాల్మి క్ అసిస్టెంట్ డాక్టర్ కుమార్, తాడివలస సురేష్, గోగులపాటి నారాయణ, రమేష్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ సింగ్ యాదవ్ జన్మ దిన వేడుకలు



చీరాల,జూలై 01, ప్రజాపాలన : సమాజ్ వాది పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకల కార్యక్రమంకు, ఎమ్మెల్యే బలరామ్ ముఖ్య అతిధిగా హాజరై, పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.తొలుత ములాయం సింగ్ యాదవ్ విగ్రహానికి, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ జంజనం.శ్రీనివాసరావు,అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంక టేశ్వర్లు, పులి హరికృష్ణ, పులి శ్రీనివాసరావు, గవిని నారాయణ, గవిని మురళి, నర్రా బ్రహ్మయ్య, శ్యాంసన్, చావలి వాసు, బుర్ల సాంబశివ రావు, దబ్బకూటి వెంకట సుబ్బయ్య, చప్పిడి రామచంద్రరావు, సీతారామయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష మరో సువర్ణ అధ్యాయం: ఎమ్మెల్యే బలరామ్



వేటపాలెం, జూలై 01, ప్రజాపాలన : రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం,మరో సువర్ణ అధ్యా యమని, చీరాలఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు.వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం-1 గ్రామ సచివాలయం పరిధిలో జరిగి న, జగనన్న సురక్ష కార్యక్రమానికి, ముఖ్యఅతిధిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీని వాసరావు, ఎంపీడీఓ శర్మ, ఆర్బిక చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, డి.టిమహేశ్వరి, గవిని వెంకట్రావు,పులి సోమయ్య, బొంతగొర్ల కోటేశ్వర రావు, గడ్డంశివయ్య, శ్రీను, గడ్డం పోలేసు, సచివాలయ, జేసీఎస్ మండలకన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు సోషల్ ఒపీనియన్ మేకర్స్

## పూర్వ డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ డా. కె.అరవిందరావు

విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి జులై 1: మీడియా మౌలిక స్వభావమే సమాజ హితమని, సమాజం పై నైతిక ప్రభావం చూపగలిగే శక్తి జర్నలిస్టులకుందని, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పూర్వ డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ డా. కె. అరవిందరావు అన్నారు. విద్యుత్, శబ్దం వంటివి చేరవేతకు వాహకం ఎలా అవసరమో, సమాజానికి మంచిని చేరవేయడానికి మీడియా కూడా అలానే అవసరమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి శనివారం సి.ఆర్ మీడియా అకాడమీ నిర్వహించే " ఆన్ లైన్ అవగాహన సదస్సు"లో భాగంగా ఈ శనివారం(01.07.23) అరవిందరావు వర్కింగ్ జర్నలిస్టులు, జర్నలిజం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. "మీడియా" అంతర్జాతీయ, జాతీయ స్థితిగతుల పై సమగ్ర అవగాహన కోసం లోతైన అధ్యయనం చేయాల్సి వుంటుందన్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న పరిణామాలను గమనించి విశ్లేషణాత్మకంగా ప్రజలకు అందించే "వాచ్ టవర్" గా జర్నలిస్టులు వుండాలని అన్నారు. జర్నలిస్టులు సమాజ అభిప్రాయాల ను రూపొందించే (సోషల్ ఒపీనియన్ మేకర్స్) వారుగా వుండాలని ఆయన సూచించారు. జర్నలిస్టులకు రాష్ట్ర ముఖ్యమంత్రి మొదలుకుని ఎవరినైనా ప్రశ్నించే అవకాశం వుందని, అంతమాత్రం చేత దీన్ని సంపూర్ణ అధికారంగా భావించరాదని అన్నారు. అధికారంగా భావిస్తే, అది మనలోని నిబద్ధతను పలుచన చేసే అవకాశం వుంటుందని ఆయన హితవు పలికారు. నిజానికి జర్నలిస్టుల స్వేచ్ఛ సాంకేతికంగా మాటలకే పరిమితమని, వారి రాతలలోని స్వేచ్ఛ ను నియంత్రించడానికి వారి ఎడిటర్లు, యాజమాన్యాలు ఎప్పుడూ వెన్నంటి వుంటాయని గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. జర్నలిస్టు కు సమాజంలో గుర్తించ దగిన మేధావి గా ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు వుంటాయని, వాటిని అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. దేశంలో వామ పక్ష తీవ్రవాదానికి కాలం చెల్లిందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. గతంలో ఈ తీవ్రవాదం వల్ల, మార్పు రాగలదన్న నమ్మకం మేధావులు కలిగి వుండే వారని అన్నారు. జన సామాన్యం లో కూడా వారి పట్ల ఆదరణ తగ్గిందని అన్నారు. ఒక దేశాన్ని మరొక దేశం అస్థిర పరచేందుకు నిరంతర కుట్రలు జరుగుతూనే ఉండడం సహజమని, చాణుక్యుని రోజులనుంచి ఇటువంటి కుయుక్తులకు కొదవు లేదని ఆయన అన్నారు. ఆధునిక కాలంలో సైతం, వివిధ దేశాల మధ్య ఇటువంటి అసహజ ధోరణులు ప్రబలుతున్నాయని ఆయన అన్నారు. సమాజం లో భద్రత వుంటేనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమౌతాయని అన్నారు. ప్రస్తుత ఐ.పి.ఎస్ అధికారులు సాంకేతిక పరిజ్ఞానంలో తమ కాలం నాటి అధికారులకంటే ఉన్నతులని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రాలు విడిపోయి, భౌగోళికంగా రాష్ట్రాలు,జిల్లాలు చిన్నవై తమ సామర్థ్యం వెలికి వచ్చే అవకాశాలు తగ్గిపోయాయని ఆయన అన్నారు. అనంతరం మాట్లాడిన సి. కిరణ్మయి, అసిస్టెంట్ ప్రొఫెసర్, విక్రమ సింహపురి యూనివర్సిటీ, నెల్లూరు. వాతావరణం లో ఒక్క శాతం మాత్రమే వున్న గ్రీన్ హౌస్ వాయువులు నానాటికీ పెరిగిపోతుండడంవల్ల "గ్లోబల్ వార్మింగ్" (భూతాపం) ఏర్పడుతోందని విక్రమ సింహపురి యూనివర్సిటీ నెల్లూరు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సి. కిరణ్మయి పేర్కొన్నారు. ప్రతి శనివారం సి.ఆర్ మీడియా అకాడమీ నిర్వహించే " ఆన్ లైన్ అవగాహన సదస్సు"లో భాగంగా ఈ శనివారం(01.07.23) వర్కింగ్ జర్నలిస్టులు, జర్నలిజం విద్యార్థులను ఉద్దేశించి "గ్లోబల్ వార్మింగ్" అంశం పై ఆమె మాట్లాడారు. కార్బన్ డై ఆక్సయిడ్, మీథేన్, నైట్రస్ ఆక్సయిడ్, ఓజోన్ వాయువులు గ్రీన్ హౌస్ వాయువులు గా ఆమె తెలిపారు.గ్లోబల్ వార్మింగ్ ఎఫెక్ట్ వల్ల ధ్రువ ప్రాంతాల్లో మంచు కరిగి సముద్ర మట్టాలు పెరిగిపోవడమే కాకుండా ఉష్ణోగ్రతలు పెరిగి సమస్త జీవ జాలానికి నష్టం వాటిల్లుతోందని ఆమె అన్నారు. సాధారణంగా 30 నుంచి 33 డిగ్రీల సెల్సియస్ గా ఉండాల్సిన ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీలకు పెరిగిపోవడం చూస్తున్నామని అన్నారు. ఇందువల్ల వ్యవసాయ భూములు ఎండిపోవడం, త్రాగునీరు కలుషితమవ్వడం, అడవులు పచ్చదనం అంతరించిపోవడం సంభవిస్తున్నాయన్నారు. ఆమ్ల వర్షాలు కురిసి నేలలోని మైక్రో, మేక్రో న్యూట్రియంట్ లు తగ్గి, పంటల దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. మొక్కలలో పత్రహరితం తగ్గి కార్బన్ డై ఆక్సయిడ్ ను శోషించుకునే శక్తి తగ్గుతుందన్నారు. మానవుల్లో కంటి సమస్యలు, శ్వాస కోశ సమస్యలు పెరుగుతున్నాయన్నారు. ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల సముద్రనీటికి ఆక్సిజన్ శోషించుకునే శక్తి తగ్గి కొన్ని రకాల జల చరాలు వలస పోవడమో, అంతరించి పోవడమో జరుగుతోందన్నారు. ధ్రువ ప్రాంతాల్లో మంచు కరిగి పోతుండడంవల్ల ధ్రువ ఎలుగుబంట్లు అంతరించి పోతున్నాయన్నారు. అదేవిధంగా, ఓజోన్ పొర క్షీణత వల్ల అతినీలలోహిత కిరణాలు నేరుగా భూమికి చేరడం వల్ల మానవుల్లో చర్మ, రొమ్ము, కాన్సర్ లు, ల్యుకేమియా వంటి వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. మొక్కల పెంపకం ద్వారా కార్బన్ డై ఆక్సయిడ్ ను నిరోధించగలమని, క్లోరో ఫ్లోరో కార్బన్ ల ను విడుదలచేసే గృహోపకారణాలైన ఫ్రిడ్జ్, ఏ.సి. వాహన కాలుష్యాన్ని కలిగించే పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాల తగ్గించే చర్యలు చేపట్టడం ద్వారా గ్లోబల్ వార్మింగ్ ను నివారించ వచ్చని, ఆమె పేర్కొన్నారు. అన్ని దేశాల ప్రభుత్వాధినేతలు గ్లోబల్ వార్మింగ్ పై సమిష్టి గా తీసుకునే చర్యలు కూడా సత్ఫలితాలు ఇస్తాయని ఆమె పేర్కొన్నారు. జర్నలిజం కోర్సు డైరెక్టర్ ఎల్.వి.కె. రెడ్డి పరిచయకర్తగా వున్నారు. సి.ఆర్. మీడియా అకాడమి కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు సమన్వయ కర్తగా వ్యవహరించారు.

### జగన్ ప్రభుత్వంలో దళితుల అభివృద్ధి శూన్యం: తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపె భరత్..



సమావేశంలో మాట్లాడుతున్న గునిపే భరత్

ప్రజా పాలన జూలై 1 గోకవరం: వైకాపా ప్రభుత్వంలో దళితులకు తీవ్రఅన్యాయం జరుగుతుందని తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ అన్నారు. గోకవరం ప్రెస్ క్లబ్ భవనంలో శనివారము ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో దళితులు ఏ విధమైన అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తిరుమలాయపాలెం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్ట అనంతరం రెండు వర్గాల మధ్య వివాదం లేవనెత్తిన విషయంపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ తిరుమలాయపాలెం గ్రామాన్ని రెండుసార్లు సందర్శించిన ఫలితం శూన్యమే అని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో మా దళితుల పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు . తిరుమలాయపాలెంలో అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన దుండగులు పై ఇంతవరకు చర్యలు తీసుకోలేదని వైకాపా ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేదని విమర్శించారు. దళితులు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. దళితులకు అందవలసిన రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన ఎస్సీ సబ్ ప్లాన్ ను నిర్వీర్యం చేస్తూ వివిధ పథకాలకు ఆ నిధులు మళ్లించడం దళితుల పట్ల వివక్ష చూపడం కాదా అని మండిపడ్డారు. దేశ చరిత్రలో దళితులకు చెందిన వివిధ సంక్షేమ పథకాలు రద్దు చేసిన ఘనత కూడా దళిత వ్యతిరేకి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఇదంతా గమనిస్తున్న దళితులు సరైన రీతిలో గుణపాఠం చెబుతారని ఆ రోజులు తొందర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోల్లపు సంపత్. పళ్ళ నరేష్. గునిపె బాలచంద్ర డాక్టర్ చిన్ని తదితరులు పాల్గొన్నారు.

### ఏఐసీసీ హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడిగా హరికృష్ణ



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన ప్రతినిధి: ఏఐసిసి మండల అధ్యక్షుడిగా కె హరికృష్ణ ఎన్నుకున్నట్లు ఏఐసీసీ హ్యూమన్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షుడు కే గంగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏఐసిసి హ్యూమన్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగయ్య మాట్లాడుతూ పదవుల భర్తీ చేస్తున్న సందర్భంగా పాకాల మండలం అడుసుపల్లి గ్రామం ఇరంగారి పల్లి పంచాయతీ అడుసుపల్లి గ్రామానికి చెందిన కె హరికృష్ణ ను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.ఏఐసిసి మండల అధ్యక్షుడు హరికృష్ణ మాట్లాడుతూ పదవిలో ఉన్నంతకాలం ఏఐసిసి నిబంధనలకు లోబడి పనిచేస్తానని అన్నారు.ఎవరైనా మానవ హక్కులను ఉల్లంఘిస్తే వారి తరఫున పోరాడి వారికి న్యాయం చేస్తానని అన్నారు.నాపై నమ్మకం ఉంచి నన్ను మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఏఐసిసి జిల్లా ఉపాధ్యక్షుడు గంగయ్య గారికి కృతజ్ఞతలు తెలిపారు.

### రూరల్ మండలంలో ఘనంగా ప్రారంభమైన జగనన్న సురక్ష



గుడివాడ : గుడివాడ రూరల్ మండలం లింగవరం గ్రామ పంచాయితీ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం క్యాంపును ఎంపిపి గద్దె పుష్పరాణి జడ్పిటిసి గోళ్ళ రామకృష్ణలు శనివారం ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల వినతులను పరిష్కరించడంతోపాటు ఏ ఒక్కరూ మిగిలిపోకుండా అర్హులందరికీ వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చే లక్ష్యంతో అవసరమైన 11 రకాల ప్రధాన ధూపత్రాలను అందించడం గొప్ప విషయమన్నారు. అనతరం అర్జీ పెట్టుకున్న లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి కంభంపాటి రాజ్యలక్ష్మి, తహశీల్దార్ కె.ఆంజనేయులు, ఎంపిడివో వెంకటరమణ అర్డబ్లూఎస్ ఎఇ డి.వెంకటేశ్వరరావు, వైయస్సార్సీపి నాయకలు, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### కామేడ్ర్ కాళిదాసు నమ్మిన సిద్ధతం కోసం పనిచేశారు: సిపియం కార్యదర్శి వర్గ సభ్యులు రఘు



గుడివాడ : తను నమ్మిన సిద్ధాంతాన్ని కోసం చివరి కంటూ పనిచేసిన నాయకుడ కావేడ్ర్ లంక కాళిదాసు అని సియం జిల్లా క్యార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్.రఘు అన్నారు. శనివారం పెద్ద కాలువ సమీపంలోని ఆర్యవైశ్య సత్రంలో కామ్రేడ్ లంక కాళిదాసు సంతాప సభను నిర్వహించారు. తోలుత అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ రఘు మాట్లాడుతూ తను నమ్మిన సిద్ధాంతాన్ని కోసం చివరి వరకు పనిచేసిన వ్యక్తి కాళిదాసున్నారు. రాబోయే రోజుల్లో కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ముందుకు తీసుకువెళ్ళి సమాజంలో దోపిడీ సమాజాన్ని ఎప్పటికైనా ప్రజల సమస్యలు తీర్చగలిగేది కమ్యూనిస్టు సిద్ధాంత భావాలేనన్నారు. ఈ కార్యక్రమంలో సిపియ డివిజన్ నాయకుల ఆర్సిపి రెడ్డి, తెలుగు రైతు నాయకుడు చల్లగుల్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు, నాయకులు గాంధీ, సిఐటియు కార్యదర్శి టి.లక్ష్మణారావు, లంక సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

### మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల ఎజ్రా



గుంటూరు జిల్లా. తాడేపల్లి . జూలై 1 (ప్రజా పాలన ప్రతినిధి): తాడేపల్లి లో శనివారం మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల ఎజ్రా. దేవుడు వారికి మంచి ఆరోగ్యమును ఆయుష్షను ఇవ్వాలని దేవున్ని ప్రార్థిస్తున్నాము వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు ఎదగాలని దేవుని మనసారా ప్రార్థిస్తున్నాని కందుల ఎజ్రా,నరసరావుపేట అన్నారు.

### జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి



చీరాల, జూలై 01, ప్రజాపాలన : చీరాల మండలం ఈపూరుపాలెంలో, జగనన్న సురక్ష కార్యక్రమాన్ని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణ మూర్తి ప్రారంభించారు.ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా, సచివాలయ సిబ్బంది, వాలంటీ ర్లు, నెల రోజుల కార్యక్రమంలో ప్రతి గడపకు వెళ్లి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను, వెంటనే మంజూరు చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో చీరాల మండలం ఎంపీడీఓ నేతాజీ, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ సత్తార్, తహసీల్దార్ జె ప్రభాకరరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బోయిన కేశవులు, మాజీ జెడ్పిటిసి బిట్రా శ్రీను, ఎస్టీ సెల్ అధ్యక్షులు నల్లబోతుల రాజ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యులు ఆకురా తి పద్మినీదేవి, పాలపర్తి నాగేశ్వరరావు, మాచర్ల ఆంజనేయులు, షేక్ మస్తాన్, షేక్ నూర్, అండగుండ నారాయణ, జేసీఎస్ మండల ఇంచార్జీ బుర్ల సాంబశివరావు, నాదెండ్ల కోటేశ్వరరావు, ఆసోది అంకాళ రెడ్డి, పృథ్వి ధనుంజయ, గడ్డం శ్రీను, అక్కల శ్రీనివాస్ రెడ్డి, మచ్చా సువార్త, కోటి రవి, తేళ్ల రాంబాబు, తేళ్ల మోషా, ఏపీఎం సుబ్బారావు, ఈఓ వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ మండల కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రొంపిచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 1 (ప్రజా పాలన ప్రతినిధి): రొంపిచర్ల మండలంలోని మునమక / కొత్తపల్లి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మద్దిమడుగుల.కోటయ్య ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. మునమక గ్రామంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడటం వలన షేక్ కరీంసా (38) పార్టీ కార్యకర్తల మృతి చెందారు, షేక్.కరీంసా భౌతికకాయాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసి గారు, ఎంపిటిసిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువృకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 02, జులై 2023

# దొంగ ఓట్లతో గెలిచే కుయుక్తి

వైసీపీ ప్రభుత్వం ఎన్నికల్లో గెలవడానికి అధికారులను లోబరుచుకుని దొంగ ఓటర్లను నమోదు చేయడం, ప్రత్యర్థి పార్టీల సానుభూతిపరుల ఓటర్లను భారీగా తొలగించే పనికి పూనుకోవడం వంటి పనులు చేస్తోంది. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం మరింత ప్రమాదంలో పడింది. ప్రభుత్వానికి అధికార యంత్రాంగ సహకారం చూస్తుంటే ఈ రాష్ట్రం ఎంత ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళ్తోందనేది ఆందోళన కలిగించే అంశం. అధినాయకుడు తమ కులం వాడని, తాము అభిమానించే మతానికి చెందిన వ్యక్తి అని, వారి సేవలో తరిస్తే తమకు మంచి భవిష్యత్ ఇస్తారని భావించే అధికార యంత్రాంగం వల్లే ఈ రకమైన ఉపద్రవం కలుగుతోంది. 75 ఏళ్ల భారతదేశ చరిత్రలో జరగని రాజ్యాంగ వ్యతిరేక ఎన్నికల వ్యవహారం వైసీపీ హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో చూస్తున్నాం. తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల నుంచి రాజంపేట, కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గాలు, శాసనమండలి, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపునకు వైసీపీ సృష్టించిన అరాచకం చూసి పార్టీలు, జనాలు నిశ్చేష్టులయ్యారు. దొంగ ఐడీలతో బూత్‌లకు కనీసం 300 నుంచి 400 మంది రావడం, వారిని విపక్ష పార్టీలు గుర్తించి పోలీసులకు అప్పగించినా వదిలేయడం, ఎన్నికల అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడం వంటివి ఇప్పటివరకు జరిగిన విషయాలు. గెలుపునకు అవకాశం ఉన్న సమయంలోనే దొంగ ఐడీలతో ఓటర్లను సృష్టించిన వైసీపీ, ఇప్పుడు ఓడిపోతున్నామనే భయంతో మరింత దారుణానికి ఒడిగట్టినట్లు విపక్షాలు, మేధావులు ఆరోపిస్తున్నారు. 175 నియోజకవర్గాల్లో పోలింగ్ బూత్‌లలో దొంగ ఓట్ల చేర్పులు, ప్రత్యర్థి పార్టీలకు వేస్తారనుకునే ఓటర్లను తొలగించడం, నియోజకవర్గాలకు అవతల ఉన్న బూత్‌లకు మార్చేయడం వంటివి జరుగుతున్నాయి. వైసీపీ దుర్మార్గాన్ని గుర్తించిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సర్వే చేపట్టారు. ఒకే డోర్ నెంబరుపై వందలాది ఓట్లు చేర్చడం, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులున్న ఓట్లను వేల సంఖ్యలో తొలగించడం గుర్తిస్తున్నారు. ఇప్పటికే 14 నియోజకవర్గాల్లో 1.85 లక్షల దొంగ ఓట్లను గుర్తించి, వాటిపై రాష్ట్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం 10 వేల నుంచి 15 వేల బోగస్ ఓట్లు చేర్పించేందుకు వైసీపీ వ్యూహం పన్నిందని సమాచారం. అవే గెలుపును అందిస్తాయని ఆ పార్టీ భావిస్తోంది. వైసీపీ తన ప్రజావ్యతిరేక విధానాలు, విధ్వంస పాలన, పన్నుల బాదుడు, ప్రశ్నించిన వారిపై దాడులు, అక్రమ కేసులతో అన్ని వర్గాల ప్రజలకు దూరం అయింది. తీవ్ర ఆవేదనలో వున్న ప్రజలు అధికారపార్టీని గద్దె దించాలని పట్టుదలమీదున్నారు. మూడేళ్ల క్రితం వరకు ప్రభుత్వాన్ని విమర్శించేందుకు ప్రజలు ముందుకు రాలేదు. కాని ఇప్పుడు పబ్లిక్‌గా విమర్శిస్తున్నారంటే వారికి ఈ ప్రభుత్వంపై ఎంత కసి ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితుల్లో రాబోయే ఎన్నికల్లో ఓడిపోబోతున్నామని తెలుసుకున్న వైసీపీ అడ్డదారిలో గెలవాలని నిర్ణయించుకుంది. వాలంటీర్లు, గృహసారథులతో వ్యతిరేక ఓట్లను గుర్తించడం, ఖాళీగా వున్న ఇళ్ల డోర్ నెంబర్లతో దొంగ ఐడీలు సృష్టించడం ప్రారంభించింది. దీనికి ప్రభుత్వానికి దాసోహం అయిన ఉద్యోగులు సహకరిస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా వైసీపీకి దాసోహం అయినట్లు కనిపిస్తోంది. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో దొంగ ఐడీలు తెచ్చిన వారిని గుర్తించి పట్టుకుంటే బూత్‌లో నమోదు చేసిన వారిపై చర్యలు తీసుకోకపోవడమే వీరి ధైర్యానికి కారణం. ఈసారి జంబ్లింగ్ విధానం అమలుచేసి, మూడు నుంచి నాలుగు విడతల్లో ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్న ప్రభుత్వం బోగస్ ఓట్లను సృష్టిస్తోందని టీడీపీ ఆరోపిస్తోంది. ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన వైసీపీ తన వ్యూహం మార్చుకుంది. టీడీపీకి ఓటేసిన వారి ఓట్లను తొలగించే ప్రక్రియను చేపట్టింది. వారు వేరే ప్రాంతాలకు వెళ్లిపోతున్నట్లు తామే దరఖాస్తులు పెట్టి, వాటిని ఎలాంటి సర్వేలు చేపట్టకుండా తొలగిస్తున్నారు. గ్రామాల్లో వ్యవసాయ పనులకు వెళ్లిన టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తీసేస్తున్నారు. అంతకు రెట్టింపు సంఖ్యలో ఆ స్థానంలో దొంగ ఓటర్ల చేరికలు జరుగుతున్నాయి. ఇక చనిపోయిన వారి ఓట్ల అంశం మరొకటి. ప్రతి నియోజకవర్గంలో అయిదేళ్ల కాలంలో చనిపోయిన వారి ఓట్లు 10 వేల వరకు ఉన్నాయి. వాటిని తొలగించడం లేదని టీడీపీ ఆరోపిస్తోంది. వారి పేర్లతో అదే వయసు గల వారితో కొత్త ఐడీలు సృష్టించడం, తిరుపతి ఉప ఎన్నికల్లో గుర్తించడం తెలిసిందే. ముందే తయారుచేసిన దొంగ ఐడీలున్న వారిని ఆయా పోలింగ్ తేదీలను బట్టి తరలించి, దొంగ ఓట్లు వేయించాలనేది పథకం. బోగస్ ఓట్ల నమోదు, అర్హుల తొలగింపు కార్యక్రమంలో ఉద్యోగుల పాత్ర కీలకం. నాలుగేళ్లుగా రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో అధికార దుర్వినియోగం జరగడం చూశాం. తిరుపతి ఉప ఎన్నికల్లో, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బోగస్ ఓట్లు నమోదయ్యాయి. నర్సీపట్నంలో 17 వేలు, విశాఖ తూర్పులో 40 వేల బోగస్ ఓట్లు నమోదైనట్లు, గుంటూరు పశ్చిమ, విజయవాడ సెంట్రల్, ఉరవకొండ ప్రాంతాల్లో బోగస్ ఓట్ల నమోదుపై ప్రతిపక్ష పార్టీలు ఫిర్యాదు చేసినా ఎన్నికల సంఘం సరిగా స్పందించలేదు. వ్యవస్థలు తమ పనులు సరిగా చేయకుండా ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. సొంత ప్రయోజనాల కోసం ప్రభుత్వం చెప్పినట్లు తలాడించే ఉద్యోగులు, అధికారుల వల్లే ఎన్నికల ప్రక్రియ అపహాస్యం పాలవుతోంది. ఇలాంటి వారి వల్ల అర్హులు తమ ఓటు హక్కును కోల్పోతున్నారు. రాష్ట్రంలో బోగసు ఓట్ల నమోదు ప్రక్రియపై మాజీ ప్రభుత్వ ప్రధానాధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం సంపూర్ణ వైఫల్యంగా పేర్కొనడం ఆందోళన కలిగించే అంశం. 37 ఏళ్లలో ఇలాంటి వైఫల్యం చూడలేదన్నారాయన. ప్రభుత్వమే కావాలని ఈ వ్యవహారాన్ని రచిస్తోందా? లేక ప్రోత్సహిస్తోందా అనే అనుమానం కలగక మానదు. అయిదేళ్లు ఉండే ప్రభుత్వం కోసం అధికారులు ఇలా వ్యవహరించడం శోచనీయం. ఉన్నతాధికారులు సరిగా విధులు నిర్వహిస్తే బూత్ లెవల్ అధికారుల హద్దులు దాటకుండా ఉంటారు. ప్రజాస్వామ్యం అమలు జరగాలంటే ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలి. ఎన్నికల సంఘం ప్రత్యేక ప్రతిపత్తిని కలిగి ఉంటుంది. అందువల్ల స్వతంత్రంగా వ్యవహరించాలి. ప్రతిపక్ష పార్టీలు చేసిన ఫిర్యాదును స్వీకరించి పోలింగు బూతులో ఓటర్ల నమోదు జాబితాలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై విచారణ చేయాలి. ఒకే డోర్ నంబర్‌లో నివసించే ఓట్లను ఒకే సీరియల్‌లో నమోదు చేయాలి. కొత్త ఓట్లను నమోదు చేసినా, పాతవి తొలగించినా జాబితాలు తప్పనిసరిగా ఈఆర్వో, ఏఈఆర్వో ఆఫీస్ బోర్డులోను, వెబ్‌సైట్‌లోనూ ప్రదర్శించాలి. ఓటరు జాబితాలో డోర్ నంబర్లు సరిగా ఉన్నాయో లేవో సరిచూడాలి. ఒకే డోర్ నంబర్‌లో అనేక మంది ఓటర్లు నమోద్కైతే.. వాస్తవికతను ధ్రువీకరించి బోగస్ ఓట్లను తొలగించాలి. చనిపోయిన వారి ఓట్లను క్రమం తప్పకుండా తొలగించాలి. ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలను ప్రస్తావించిన ఫిర్యాదుదారుడికి ఈసీ తీసుకున్న చర్యను, తగిన సమాచారాన్ని ప్రత్యుత్తరంగా అందించాలి. వలస వచ్చిన, వెళ్లిన ఓటర్ల నమోదు, తొలగింపుల విషయంలో రాతపూర్వక ఆదేశాలు ఇవ్వాలి.

# లేపాక్షి హబ్‌లో రాజకీయ మాయాజాలం

భూముల కేటాయింపు నుండి భూములను చౌకగా కొట్టేసే ఈ క్రమంలో నష్టపోయింది మాత్రం భూములు కోల్పోయిన రైతులు, అప్పులు ఇచ్చిన బ్యాంకులు. అంటే ఆ బ్యాంకుల్లో దాచుకున్న మధ్యతరగతి ప్రజలు. ఉద్యోగాల ఆశ చూపి తమ పొలాలను పొందిన పెట్టుబడిదారులు, వారికి అండగా నిలిచిన రాజకీయ నేతలు... వేలు, లక్షల కోట్ల రూపాయలు లాభపడుతుంటే...భూములు కోల్పోయి అనాథలుగా మారిన రైతు, కూలీలు వలస జీవులుగా మారారు. పాలకుల ఆశ్రయం వున్న పెట్టుబడిదారులు లెక్కలేనన్ని మార్గాల్లో సంపద పోగేసుకోవచ్చనడానికి సాక్ష్యం లేపాక్షి నాలెడ్జ్ హబ్. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాకు లేపాక్షి నాలెడ్జ్ హబ్ రావడం ద్వారా వేల కోట్ల పెట్టుబడులు, లక్షన్నర ఉద్యోగాలు వస్తాయని పాలకులు హామీ ఇచ్చి 2008–09 సంవత్సరాల్లో భూసేకరణ చేపట్టారు. బెంగళూరు– హైదరాబాద్ జాతీయ రహదారి పక్కనే ఆంధ్రప్రదేశ్ సరిహద్దు మొదలైనప్పటి నుండి సుమారు 18 కి.మీ దూరం పొడవున 8,844.01 ఎకరాల భూములు సేకరించారు. ఈ భూములు బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి అతి సమీపంలో వున్నాయి. ఇంత విలువైన భూములను రైతుల నుండి చౌకగా సేకరించారు. ఎసైన్డ్ భూమి ఎకరం రూ. లక్ష 75 వేలు, ప్రభుత్వ భూమికి రూ. 50 వేలు, పట్టా భూములకు గరిష్టంగా మూడు లక్షల రూపాయలకు నాటి రాజశేఖర రెడ్డి ప్రభుత్వం సేకరించింది. 2009లో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) లేపాక్షి నాలెడ్జ్ హబ్ సంస్థతో ఒప్పందం చేసుకొని అతి చౌకగా రూ.125 కోట్ల రూపాయలకు ఈ మొత్తం భూములను అప్పగించింది. లేపాక్షి నాలెడ్జ్ సంస్థ ఆ తర్వాత 'ఇందూ ప్రాజెక్ట్స్'కు చెందిన సంస్థగా మారింది. ఒప్పందం ప్రకారం భూములు స్వాధీనం చేసుకున్న 10 నుండి 15 సంవత్సరాల్లోపు 8 వేల కోట్ల నుండి 10 వేల కోట్ల పెట్టుబడులతో ఒకటిన్నర లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలి. అయితే పరిశ్రమ స్థాపించిందీ లేదు. ఒక్క ఉద్యోగం ఇచ్చిందీ లేదు.

**పాలకుల తోడుంటే కోట్లల్లో లాభం**

లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూముల బాగోతం పరిశీలిస్తే ఆశ్రిత పెట్టుబడిదారుల దగ్గర పెద్దఎత్తున సంపద ఎలా పోగుబడుతుందో అర్థమవుతుంది. భూముల సేకరణ, నకిలీ సంస్థల ఏర్పాటు, వివిధ సంస్థల మధ్య భూముల బదలాయింపు, బ్యాంకుల్లో రుణాలు పొందడం, ఎగవేతలు, దివాలా పేరుతో అతి తక్కువ మొత్తాన్ని నిర్ణయించడం, ప్రజా సంపద లూటీ చేయడం వంటి వివిధ దశల్లో జరుగుతుంది. అన్ని దశల్లో పెట్టుబడి లాభపడడం దీని ప్రత్యేకత. ఈ ప్రక్రియలో మొదటి దశ భూముల సేకరణ. భూములు పొందిన ఇందూ సంస్థ ఇక్కడ పరిశ్రమలు స్థాపించడం కంటే ఈ




భూములను ఇతర సంస్థలకు అమ్మడం, బ్యాంకుల్లో తాకట్టు పెట్టి భారీ ఎత్తున సంపద పోగేసుకోవడమే తన లక్ష్యంగా అడుగులు వేసింది. నకిలీ సంస్థలను ఏర్పాటు చేసి వాటికి భూ బదలాయింపు చేయడం రెండవ దశ. లేపాక్షి హబ్‌కు ఇచ్చిన భూముల్లో కొన్ని వేల ఎకరాలను వివిధ సంస్థలకు అమ్మివేసేందుకు లేపాక్షి సైన్స్ అండ్ టెక్నాలజీ పార్క్స్ ప్రైవేట్ లిమిటెడ్, లేపాక్షి హెరిటేజ్ వెల్‌నెస్ విలేజ్ ప్రైవేట్ అనే రెండు కొత్త సంస్థలను సృష్టించింది. మొదటి సంస్థకు 2,000 ఎకరాలు, రెండో సంస్థకు 650 ఎకరాలను ఇందూ సంస్థ బదిలీ చేసింది. ఇలా బదిలీ చేయడానికి అవసరమైన ఖర్చుల కోసం ఢిల్లీకి చెందిన 'గ్లోబల్ ఎమర్జింగ్ మార్కెట్స్ ఇండియా లిమిటెడ్'తో రూ.5 కోట్లను లేపాక్షి నాలెడ్జ్ అప్పుగా తీసుకుంది. లేపాక్షి తాను సృష్టించుకున్న రెండు సంస్థలకు బదిలీ చేసిన 2,650 ఎకరాల భూమిని ఈ గ్లోబల్ సంస్థకు రూ.238.5 కోట్ల కు 2012 మార్చి 19న ఇందూ సంస్థ అమ్మివేసింది. లేపాక్షి భూముల సేకరణలో జరిగిన అక్రమాలపై విచారణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ భూములను తన ఆధీనంలోకి తీసుకుంది. ఇందూ కంపెనీ గ్లోబల్‌కు రూ.5 కోట్ల అప్పు చెల్లించలేదు. తాము ఇందూ సంస్థకు ఇచ్చిన రూ.5 కోట్లు వడ్డీతో కలిపి రూ.25.84 కోట్లు అయిందని, తమకు ఇస్తామన్నా 2,650 ఎకరాల భూమిని లేపాక్షి సైన్స్ అండ్ టెక్నాలజీ పార్క్, లేపాక్షి హెరిటేజ్ సంస్థలు ఇవ్వలేదని అందువల్ల ఆ రెండు సంస్థలపై దివాలా చర్యలు చేపట్టాలని గ్లోబల్ సంస్థ 2021లో జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) బెంగళూరులో పిటిషన్ వేసింది. 2,650 ఎకరాల భూమి కోసం రూ.238.5 కోట్లు చెల్లించాల్సిన గ్లోబల్ సంస్థ ఇందూకు రూ.5 కోట్లు అప్పు ఇవ్వడమేమిటి?! వందల కోట్ల ఇందూ సంస్థ రూ.5 కోట్ల అప్పు తీర్చలేకపోవడమేమిటి?! అప్పు తీర్చలేదు కాబట్టి దివాలా పద్ధతులు అనసరించి 2,650 ఎకరాల భూమిని (ప్రస్తుత ధర ప్రకారం ఆ భూముల ధర సుమారు రూ.1500 నుండి రూ.1700 కోట్లు) ఆ రూ.5 కోట్లకే గ్లోబల్ సంస్థకు అప్పగించే ప్రయత్నాలు చూస్తుంటే ఆశ్రిత పెట్టుబడి ఎలా సంపదను పోగేసుకుంటుందో అర్థమవుతుంది.

**చౌకగా భూములు కొల్లగొట్టడం**

గ్లోబల్ సంస్థకు బదిలీ చేయాల్సిన 2650 ఎకరాలు పోగా మిగిలిన భూముల్లో 4,191 ఎకరాలను ఇందూ సంస్థ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి పెద్ద ఎత్తున రుణాలను తీసుకోవడం మూడో దశ. ఇలా ఇందూ ప్రాజెక్టు వివిధ భూములను 11 బ్యాంకుల్లో తాకట్టుపెట్టి తీసుకున్న అప్పులు 2019 మార్చి నాటికి రూ. 4,189.95 కోట్లు. ఇందులో లేపాక్షి నాలెడ్జ్ భూములు కూడా వున్నాయి. ఇందూ సంస్థకు ఇచ్చిన మొత్తం రుణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాది రూ.996.62 కోట్లతో మొదటి స్థానం. ఇందూ ప్రాజెక్ట్స్ సంస్థ దివాలా తీసినట్లు ఆ తర్వాత మరో అంకానికి తెరతీసింది. రైతులు పంటల సాగు కోసం తీసుకున్న అప్పు సకాలంలో చెల్లించకపోతే వేలం నోటీసులు పంపి, ఆ రైతు అకౌంట్‌లో ఏ డబ్బు పడ్డా వాటిని పాత అప్పుకు వడ్డీతో సహా జమ చేసుకుంటున్న ప్రభుత్వ విధానాలు... బడా కంపెనీలకు ఎలా ప్రజా సంపదను దోచి పెడతాయో ఇందూ ప్రాజెక్ట్స్ దివాలా ప్రక్రియ స్పష్టం చేస్తుంది. ఈ సంస్థకు అప్పు ఇచ్చిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలు క్లెయిమ్ చేసిన మొత్తం 2019 మార్చి 5 నాటికి రూ.4,189.94 కోట్లు కాగా రూ. 4,138.54 కోట్ల అప్పులను రద్దు చేసుకోవడానికి బ్యాంకులు, ఆర్థిక సంస్థలు అమోదించాయి! ఎవరి సొమ్ము ఎవరికి దానం చేశారు? మిగిలిన మొత్తాన్ని ఎర్తిన్ ప్రాజెక్టు అనే కంపెనీ, ట్రాన్స్‌మిషన్ అండ్ ప్రాజెక్ట్స్ భాగస్వామ్యంతో రూ.500 కోట్లు చెల్లించగలమని ప్రతిపాదించడం, అప్పులు ఇచ్చిన సంస్థలు అంగీకరించడం వెంటవెంటనే జరిగిపోవడం ఆశ్రిత పెట్టుబడిదారుల పరిణామంలో నాలుగో దశ. ఎర్తిన్ సంస్థ రూ.500 కోట్లు చెల్లించడానికి అంగీకరించడంతో ఇందూ సంస్థ తాకట్టు పెట్టిన ఆస్తులన్నీ ఎర్తిన్ కంపెనీకి వెళ్లాయి. ఇందులో లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు సంబంధించిన 4,191 ఎకరాలు వున్నాయి. ప్రస్తుతం ఇక్కడ ఎకరం భూమి రూ. 45 లక్షల నుండి రూ. ఒకటిన్నర కోటి వరకు వుంటుంది. ఈ లెక్కన రూ. 500 కోట్లు చెల్లించే ఎర్తిన్ సంస్థకు లక్షల కోట్ల భూమి స్వంతం అవుతుంది. ఈ ఎర్తిన్ ప్రాజెక్ట్స్‌లో డైరెక్టర్‌గా నేటి ముఖ్యమంత్రి మేనమామ, కమలాపురం శాసనసభ్యుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమారుడు రామానుజుల రెడ్డి వుండడం...కార్పొరేట్ సంస్థలకు, రాజకీయ నాయకులకు ఉన్న బంధానికి నిదర్శనం. భూముల కేటాయింపు నుండి భూములను చౌకగా కొట్టేసే ఈ క్రమంలో నష్టపోయింది మాత్రం భూములు కోల్పోయిన రైతులు, అప్పులు ఇచ్చిన బ్యాంకులు. అంటే ఆ బ్యాంకుల్లో దాచుకున్న మధ్యతరగతి ప్రజలు. ఉద్యోగాల ఆశ చూపి తమ పొలాలను పొందిన పెట్టుబడిదారులు, వారికి అండగా నిలిచిన రాజకీయ నేతలు... వేలు, లక్షల కోట్ల రూపాయలు లాభపడుతుంటే...భూములు కోల్పోయి అనాథలుగా మారిన రైతు, కూలీలు వలస జీవులుగా మారారు.

# పాక్ దైన్యం తీరేనా..?

రాజకీయ సంక్షోభానికి తోడు, ఆర్థికంగా అష్టకష్టాలు పడుతున్న పాకిస్థాన్‌కు కాస్తంత ఉపశమనం దక్కింది. మూడుబిలియన్ డాలర్ల సాయానికి సంబంధించి ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్)కు, పాకిస్థాన్ అధికారులకు మధ్య ఒప్పందం కుదిరింది. పాకిస్థాన్ విశ్వప్రయత్నం చేస్తున్నా గత ఎనిమిదినెలలుగా ముందుకు కదలని ఈ సంగతిని ఐఎంఎఫ్ కూడా ధ్రువీకరించిన నేపథ్యంలో ఇక ఏ అడ్డంకులూ ఉండకపోవచ్చు. రాబోయే తొమ్మిదినెలల కాలానికి సంబంధించి జరగబోతున్న ఈ తాత్కాలిక సర్దుబాటులో ఆశించినదాని కంటే ఎక్కువే దక్కినందుకు పాకిస్థాన్ నాయకులంతా దేవుడికి కృతజ్ఞతలు చెబుతున్నారు. పాకిస్థాన్ స్థిరంగా అభివృద్ధిపథంలో నడవడానికి ఇది ఉపకరిస్తుందని ప్రధాని షరీఫ్ గొప్పకు పోతున్నారు కానీ, విదేశీమారక ద్రవ్యనిలువలు కుప్పకూలిపోయి, చెల్లింపుల సమస్య ఎదుర్కొంటున్న దేశాన్ని ఈ సాయం మరింత సంక్షోభంలో పడవేసే ప్రమాదమైతే కనిపిస్తోంది. దిగుమతులను నిలిపివేసినప్పటికీ విదేశీమారకం నెలరోజులకే ఉన్నదని, విద్యుత్ సహా పలురంగాలు కుప్పకూలిపోయాయని అంటూ పాక్ ఎదుర్కొంటున్న చాలా కష్టాలను ఐఎంఎఫ్ ప్రస్తావించింది. ద్రవ్యోల్బణం యాభైయేళ్ళ రికార్డు స్థాయికి చేరి, దిగుమతులు నిలిచిపోయి, ఆహార ఉత్పత్తుల ధరలు ఆకాశాన్ని అంటి ప్రజలు కష్టాలుపడుతున్న వార్తలు నిత్యం చూస్తూనే ఉన్నాం. ఇటీవలే పంజాబ్ ప్రావిన్సులో ప్రభుత్వం ఉచితంగా గోధుమపిండి పంచుతున్న సందర్భంలో తొక్కిసలాట జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. వీధి దొంగతనాలు పెరిపోయి, ప్రతిఘటించినవారిని హత్యలు చేయడం వరకూ పరిస్థితి వచ్చింది. ప్రజలు ఈద్ వేడుకలను కూడా చక్కగా జరుపుకోగలస్థితిలో లేరని, చివరకు బలిపశువుల దొంగతనాలు కూడా జరుగుతున్నాయని వార్తలు వస్తున్నాయి. రూపాయి విలువ గణనీయంగా పడిపోయి, వేతనాలు, చెల్లింపులు నిలిచిపోయి, తీవ్ర ఆర్థిక, ఆహార సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్ నుంచి విదేశీ కంపెనీలు సైతం తరలిపోతున్నాయి. ముడిసరుకుల దిగుమతి, విదేశీచెల్లింపుల స్తంభన వంటి నిర్ణయాలతో సరఫరా గొలుసు దెబ్బతిని చాలా సంస్థలు ప్లాంట్లను మూసివేశాయి. మంత్రుల స్థాయిని కుదించడం, వారి విదేశీయానాలను రద్దుచేయడం, ప్రభుత్వ వాహనాలను కొనుగోలుచేయకపోవడం వంటి పలు నిర్ణయాలతో షెహబాజ్ ప్రభుత్వం ఓ ఏడువందల మిలియన్ డాలర్ల పొదుపు ప్రణాళికను ప్రకటించినప్పటికీ అది అంతగా ఆచరణసాధ్యం కాలేదు. చివరకు విదేశాల్లో ఉన్న ప్రభుత్వ ఆస్తులను కూడా అమ్ముకోవాల్సివస్తున్న తరుణంలో, ఇప్పుడు ఐఎంఎఫ్ ప్రకటించిన సాయం ఓ తాత్కాలిక ఉపశమనం. దీని కారణంగా, ఇంతవరకూ తనకు మొఖం చాటేసిన సౌదీ అరేబియా వంటి మిత్రదేశాలు ముందుకు వచ్చి ఎంతోకొంత ఆర్థికసాయం చేస్తాయని పాకిస్థాన్ నమ్మకం. ఐఎంఎఫ్ కేవలం సాయం చేసి ఊరుకోదు. బడ్జెటేతర ఖర్చులు తగ్గించుకోవాలని, సబ్సిడీలు కుదించాలని, పన్నుమినహాయింపులకు స్వస్తిపలకాలని అంటూ రాబోయే కాలంలో ప్రభుత్వం ఎలా నడుచుకోవాలో అది సూచనలు చేసింది. విద్యుత్ సహా చాలారంగాల్లో సబ్సిడీలు అధికంగా ఉన్నాయనీ, చేస్తున్న వ్యయానికి అనుగుణంగా రాబడి ఉండాల్సిందేనని ఆ సంస్థ శాసించింది. తదనుగుణంగా పాకిస్థాన్ చర్యలు ఉండాలి కనుక ఇప్పటికే అధికధరలతో బాధపడుతున్న ప్రజలకు మరింత సెగ తప్పదు. నష్టదాయకమైన ప్రభుత్వ సంస్థల మూసివేత లేదా ప్రైవేటీకరణ విషయంలోనూ ఐఎంఎఫ్ పట్టుదలగా ఉంది. ఆర్థికస్థితిని చక్కదిద్ది, ఒడ్డునపడేసే



పేరిట రేషన్ సరఫరాలనుంచి సెంట్రల్ బ్యాంక్ నిర్ణయాలవరకూ ఐఎంఎఫ్ సమస్తం తన చేతుల్లోకి తీసుకుంది. సాయానికి ప్రతిగా అది పాకిస్థాన్‌ను ఎన్నడూ లేనంత కఠిన నిర్ణయాలకు కట్టుబడేట్టు చేసిందని, వాటిని అమలుచేయడం ప్రస్తుత ప్రభుత్వానికే కాక, రాబోయే ప్రభుత్వానికి కూడా ప్రమాదకరమని నిపుణులు అంటున్నారు. అప్పు దక్కినందుకు సంబరపడవద్దు, మరింత భయానకమైన పరిస్థితులకు ప్రజలు సిద్ధంగా ఉండాలని వారు హెచ్చరిస్తున్నారు. పాక్ ప్రస్తుత పార్లమెంటు గడువు ఆగస్టు 12కల్లా ముగుస్తున్నందున, అరవైరోజుల్లోగా అంటే అక్టోబర్‌లో ఎన్నికలు జరగాల్సి ఉంది. తాను ఎలాగూ కుర్చీలో ఉండబోనని, ఆర్థిక సంక్షోభానికి తోడుగా దేశంలో అంతర్యుద్ధ పరిస్థితులను సృష్టించిన ఇమ్రాన్‌ఖాన్ మీద కక్షసాధించడానికి ఇంతకంటే మంచిమార్గంలేదని షెహబాజ్ అనుకొని వుంటారు.

## అంజిరెడ్డి హాస్పిటల్ కు మరొక గుర్తింపు చెందిన డా..కోటా శబరి గిరీష్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 1 (ప్రజాపాలన ప్రతినిధి): గుండె డాక్టర్ కు అభినందనలు పల్నాడు జిల్లా నరసరావుపేట లో అంజిరెడ్డి హాస్పిటల్ కు మరొక గుర్తింపు చెందిన డా..కోటా శబరి గిరీష్.కార్డియాలజీ విభాగంలో క్యాట్ ల్యాబ్ లో అమర్చేటువంటి గుండెకు సంబంధించిన స్టంట్ లు మరియు ఇతర అధునాతన క్యాత్ ల్యాబ్ ప్రొసీజర్స్ నిర్వహిస్తున్నటువంటి ప్రముఖ 40 మంది గుండె వైద్య నిపుణులను భారతదేశం మొత్తం మీద ఎంపిక చేయటం జరిగింది. వారికి ఈరోజు హైదరాబాదులోని HICC convention center నందు నేషనల్ ఇంటర్వెన్షనల్ కౌన్సిల్ of CSI( కార్డియాక్ సొసైటీ ఆఫ్ ఇండియా) చైర్మన్ వారి చేతుల మీదుగా అవార్డుల బహుకరణ చేయడం జరిగింది. అవార్డును షైనింగ్ స్టార్ ఆఫ్ ఇండియా అవార్డుగా నామకరణం చేయడం జరిగింది. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఈ యొక్క అవార్డు పొందిన ముగ్గురు గుండె వైద్య నిపుణులలో మన యొక్క నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ లో అత్యాధునిక క్యాట్ ల్యాబ్ సహాయంతో అధునాతనమైనటువంటి మరియు క్లిష్టమైనటువంటి గుండె వ్యాధులకు వైద్యం అందిస్తున్నటువంటి మన ప్రముఖ సర్టిఫైడ్ ఇంట్రవెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కోటా శబరి గిరీష్ గారికి ఈ అవార్డు బహూకరించడం జరిగింది.పల్నాడు జిల్లా మరియు పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజానీకానికి ఆరోగ్య శ్రీ సహాయంతో అతి తక్కువ ఖర్చుతో ఎంతో క్లిష్టమైనటువంటి అన్ని రకముల గుండె జబ్బులకు తన విశేష అనుభవంతో సేవలందిస్తున్నటువంటి డాక్టర్ కోటా శబరి గిరీష్ కి పలనాడు ప్రజలు మరియు హాస్పటల్ యాజమాన్యం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు మరియు వారి సేవలను గుర్తించినటువంటి కార్డియాక్ సొసైటీ ఆఫ్ ఇండియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ.. డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నరసరావుపేట.

## ఆక్యుపంక్చరు వైద్యంతో సర్వ రోగాలు నయం



నరసాపురం, జూలై 1 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆక్యుపంక్చర్ వైద్య (సూది వైద్యం) విధానంతో సర్వ రోగాలు నయమవుతాయని ప్రముఖ ఆక్యుపంచరిస్ట్, కొవ్వలి ఫౌండేషన్ కార్యదర్శి కొండా శ్రీధర్ అన్నారు. శనివారం పట్టణంలోని 7వ వార్డులో కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరంలో కొండా శ్రీధర్ పలువురు రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన ఆక్యుపంక్చర్ వైద్య విధానానికి మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. ఇతర రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఆక్యుపంక్చర్ వైద్యానికి ఇస్తున్న రాయితీలను మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. ప్రతీ నెల మొదటి వారంలో కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాము స్వచ్ఛందంగా ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య సేవలను అందిస్తున్నామని ఆయన తెలిపారు. నరసాపురం పరిసర ప్రాంతాల్లోని ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంకు భాస్కర నాయుడు తదితరులు, భోగిరెడ్డి ముత్యం పాల్గొన్నారు.

## జూలై 3 న అంబటి ఆంజనేయులు సంస్మరణ సభ



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి: ఐజేయూ నాయకులు కామ్రేడ్ అంబటి ఆంజనేయులు సంస్మరణ సభ విజయవాడలోని శ్రీరామ ఫంక్షన్ హాల్ లో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ, విజయవాడ యూనిట్, ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జులై 3వ తేదీ (సోమవారం) ఉదయం పది గంటలకు ఈ కార్యక్రమం జరుగనుందన్నారు. విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు నిమ్మరాజు చలపతిరావు,అర్ వసంత ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐజేయూ జాతీయ అధ్యక్షుడు కే. శ్రీనివాసరెడ్డి, సెక్రెటరీ జనరల్ బల్విందర్ సింగ్ జమ్ము, పూర్వ అధ్యక్షుడు ఎస్ ఎన్ సిన్హా, రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్ తదితరులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు, వివిధ రంగాల ప్రముఖులు , రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన జాతీయ, అయా రాష్ట్రాల యూనియన్ నాయకులు పాల్గొంటారని ప్రకటనలో పేర్కొన్నారు. సభ ప్రారంభానికి ముందు ప్రెస్ క్లబ్ లో అంబటి ఆంజనేయులు చిత్రపటం ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

# 'జగనన్న సురక్ష' ఒక వరం

### అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు

### 6 కోట్ల 36 లక్షలతో సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్ కే దక్కుతుంది

### నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

### పండుగ వాతావరణాన్ని కల్పించిన జగనన్న సురక్ష కార్యక్రమం





పల్నాడు జిల్లా .నరసరావుపేట .జూలై 1 (ప్రజా పాలన ప్రతినిధి.): జగనన్న సురక్ష పథకం ఒక వరం అని , అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నరసరావుపేటలోని తొమ్మిదవ వార్డులో జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లో తే టి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఆర్ డి ఓ తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వారు మాట్లాడుతూ అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న తపన, తాపత్రయంతో ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా దానిని పరిష్కరించాలన్న చిత్తశుద్ధితోనే 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నెలరోజులపాటు నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని అందుబాటులోకి తెచ్చారని పేర్కొన్నారు.ఇప్పటికే రాష్ట్రంలో శాచ్యురేషన్ పద్ధతిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి చేసిన జగనన్న ప్రభుత్వం.. అర్హులై ఉండి ఏ కారణంతోనైనా ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ఈ 'జగనన్న సురక్ష' ద్వారా ఇంటింటినీ జల్లెడ పట్టనుందని, తద్వారా వారికి లబ్ధి చేకూర్చడంతో పాటు వారికింకేమైనా సర్టిఫికెట్లు (జనన, మరణ, కుల, సీసీఆర్సీ, రేషన్ కార్డు డివిజహోన్, హౌస్ హెూల్డ్ డివిజన్, ఇన్‌కమ్ మొదలైన 11 రకాల ధ్రువీకరణపత్రాలు) అవసరమైతే సర్వీస్ ఫీజు లేకుండా వాటిని ఉచితంగా అందించనుందని తెలిపారు. ఇప్పటికే ఈ వార్డులో ఆరు కోట్ల 36 లక్షల తో సంక్షేమ పథకాలు అందించామని అన్నారు 346 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేశామని అన్నారు ఇంకా 41 మంది దరఖాస్తు చేసుకున్నారని రెండో విడతలో వారికి కూడా తెలిపారు. ఎవరికైనా రేషన్ కార్డు సమస్య ఉంటే తక్షణమే పరిష్కరిస్తారని తెలిపారు ఇక్కడ ఇక్కడ సుమారు 11 కస్టర్స్ ఉన్నాయని 1048 ఇల్లు ఉన్నాయని వాటిలో 116 టోకెన్లు ఇచ్చామని తెలిపారు 63 క్యాస్ట్ సర్టిఫికెట్లు 52 ఇన్కమ్ సర్టిఫికెట్లు ఒక రైస్ కార్డు ఈరోజు అందించామని తెలిపారు ఇంకా ఎవరికైనా ఏ సమస్య ఉన్నా కార్డులో చేర్పులు మార్పులు తొలగింపులు ఉన్న దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు శివారు కాలనీలలో మున్సిపాలిటీ కి విలీనం చేశామని తెలిపారు ఇప్పటికే ఐదు కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం సైడ్ కాలవలు మంచినీటి సదుపాయం ఏర్పాటు చేశామని తెలిపారు 99 లక్షలతో సిసి రోడ్లు కోటి 51 లక్షలతో మంచినీటి సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు నాడు నేడు పథకం కింద స్కూళ్లలో 48 లక్షలతో ఆధునీకరణ చేపట్టామని తెలిపారు 48 లక్షలతో డ్రైనేజీలు నిర్మాణం చేపట్టామని శివారు కాలనీలో పూర్తిగా అభివృద్ధి చేస్తామని తెలిపారు మంచినీటి సదుపాయం కోసం ఆరు కోట్ల 75 లక్షలతో ఓహెచ్ఆర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు 9వ వార్డు భాషలకు మంచినీటి సౌకర్యం రెండు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు జగనన్న పథకాలు కింద ఇప్పటికే 420 మంది మహిళలకు ఆసరా కింద 62 లక్షల రూపాయల అందించామని అమ్మఒడి కింద 295 మందికి కోటి రూపాయలు అందించినట్ల తెలిపారు. పెన్షన్లు 356 మందికి అందిస్తున్నట్లు తెలిపారు గత ప్రభుత్వంలో 156 పెన్షన్ ఇచ్చారని ఇప్పుడు 200 కలిపి మొత్తం 356 పెన్షన్ ఇస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఇంటిని సందర్శించి నేరుగా సమస్యలను స్వీకరించి..వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, జగనన్న మీద, జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ, అభిమానం ఉన్న ఉత్సాహవంతులతో కూడిన టీమ్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఇంటినీ సందర్శిస్తుందని, అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ధి అందని వారుంటే వారిని గుర్తించి సమస్య పరిష్కారానికి కావాల్సిన పత్రాలు సేకరిస్తారని, వారికేమైనా కుల, ఆదాయం, జనన మొదలైన సర్టిఫికెట్లు అవసరమైతే వాటికి అవసరమైన పత్రాలను తీసుకుని దరఖాస్తులను వారు దగ్గరుండి పూర్తిచేస్తారని అన్నారు.సమస్య పరిష్కారమయ్యే వరకు తోడుగా..ఇలా తీసుకున్న దరఖాస్తులను సచివాలయానికి తీసుకెళ్లి వాటిని అక్కడ సమర్పించి, టోకెన్ నంబర్, సర్వీస్ రిక్వెస్ట్ నంబరు తీసుకుని వాటిని తిరిగి ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తారు.అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి వారు దరఖాస్తు చేసుకున్న అర్హత పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతే టి, జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ నరసరావుపేట ఆర్డిఓ, ఉడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, మున్సిపల్ కమిషనర్ సచివాలయం సిబ్బంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కృషి



ప్రజాపాలన జులై 1 గోకవరం: మండల పరిషత్ నిధులతో స్మశాన వాటికలో వాటర్ ట్యాంకు గ్రామంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ జడ్పిటిసి సర్పంచ్ అడపా వెంకట్రావు, ఎంపీటీసీ మజ్జురి అప్పారావు,చేతుల మీదగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో స్మశాన వాటికలో నీళ్ల లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. గ్రామస్తులు రాజమంద్రపు సుబ్బారావు, గుల్లంపూడి నాగేశ్వరరావు, ఎంపీపీ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే ఎంపీపీ స్పందించి స్మశాన వాటికలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి రెండు లక్షల.రూ.లు అలాగేకాపు వీధిలో 10 లక్షల రూ.లతో సిసి రోడ్డు,నిర్మాణానికిమండల పరిషత్ నిధులు మంజూరు చేయటంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ మాట్లాడుతూ కామరాజుపేట గ్రామంలో స్మశాన వాటికలో వాటర్ ట్యాంకు లేక గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకురావడం జరిగింది అన్నారు. తక్షణమే స్పందించి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు, దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సింబోత అచ్చురాజు, తోలేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## కేశనుపల్లిలో జగనన్న సురక్ష



దాచేపల్లి ప్రజాపాలన :పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేసనపల్లి గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మూలగుండ్ల కృష్ణకుమారి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సమచితంగా పథకాలు అందిస్తూ మునుపెన్నడూ లేని విధంగా నిరుపేద ప్రజలకు పథకాల అందిస్తున్న ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అంతే రా చేస్తున్నారని కొని ఆడారు జగనన్న సురక్ష పథకం ద్వారా ఉచితంగా జనన, కుల ధ్రువీకరణ పత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు అంతేకాక గ్రామంలో రెండు ఎకరాలు ఉన్న రైతులకు సాగరం కోసం కందులు కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు గత రెండు రోజుల క్రితం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం చేపట్టారని ఆ కార్యక్రమంలో ఇష్టానుసారంగా మాట్లాడారని 2014 నుండి 19 సంవత్సరాల వరకు మీరు అధికారంలో ఉండి ప్రజలను మర్చిపోయామని మేము అధికారంలోకి వస్తే ప్రజలకు ఏదో చేస్తామని మాట్లాడుతున్నారు 2014లో డ్వాక్రా రుణమాఫీ రైతు రుణమాఫీ అంటూ ప్రజలను మోసం చేసి ఏమి చేయలేదని మరల ఏ మొఖం పెట్టుకొని ప్రజలు అడుగుతున్నారని అన్నారు నేడు పారదర్శకంగా గ్రామాల్లో సచివాల వ్యవస్థ తీసుకొొచ్చి అనేక సంక్షేమా పరకాలను ప్రజలకు అందిస్తున్నారని ప్రజలు జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రానున్న రోజుల్లో జగన్మోహన్ రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండదండగా ఉండి జగనన్న మాట నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో డీపీవో భాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ శోభరాణి,తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, గ్రామ వైసీపీ నాయకులు నెల్లూరు కోటేశ్వరరావు, ఉల్లేరు హనుమంతు రావు సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

## గోయాజ్ సిల్వర్ షోరూం ప్రారంభోత్సవంలో హీరోయిన్ శ్రీలీల సందడి



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి : పెళ్ళి సందడి, ధమాకా, పవన్ కళ్యాణ్ సరసన ఉస్తాద్ భగత్ సింగ్ లో నటించిన ప్రముఖ సినీ హీరోయిన్ శ్రీ లీల నగరంలో సందడి చేసింది. ప్రముఖ సిల్వర్ జ్యువలరీ షోరూంను ప్రారంభించడానికి శనివారం ఆమె నగరానికి విచ్చేశారు. శ్రీలీలను చూసేందుకు అభిమానులు పెద్దఎత్తున తరలిరావడంతో పండుగ వాతావరణం నెలకొంది. సిల్వర్ ఆభరణాల తయారీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును పొందిన ప్రముఖ గోయాజ్ సిల్వర్ సంస్థ తన మూడో షోరూంను నగరంలోని ఎంజీ రోడ్డులో ప్రారంభించింది. ఈ షోరూంను ప్రముఖ సినీ హీరోయిన్ శ్రీలీల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సంవత్సరం హైదరాబాద్ కేపీహెచ్బీ, పంజాగుట్టలో రెండు షోరూంలను ప్రారంభించిన గోయాజ్ సంస్థ, అనతికాలంలోనే అద్భుతమైన వెండి ఆభరణాల డిజైన్లతో మగువుల మనసు దోచుకుంది. ఇప్పుడు నగరంలో ప్రారంభించిన తమ మూడో షోరూం ద్వారా అద్భుతమైన డిజైనర్ ఆభరణాలతో స్వాగతం పలుకుతుంది. ఈ సందర్భంగా నటి శ్రీల మాట్లాడుతూ, ఈ షోరూంలో ఉన్న డిజైన్స్ చాలా అద్భుతంగా ఉన్నాయని, చిన్న పిల్లల దగ్గర నుండి పెద్దవాళ్ల వరకు అందరిని తప్పకుండా ఈ వెండి ఆభరణాలు ఎంతగానో ఆకట్టుకుంటాయని అన్నారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన హీరోయిన్ శ్రీలీల గోయాజ్ సిల్వర్ జూవలరీని ధరించి సందడి చేశారు.

## మందా మోషే కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన వైసీపీ జిల్లా నాయకులు కందుల ఎజ్రా



పల్నాడు జిల్లా నరసరావుపేట జూలై 1 (ప్రజాపాలన ప్రతినిధి): స్థానిక క్రిస్టియన్ పాలెం నందు మంద మోషె పక్షవాతంతో బాధ పడుతూ మరణించినాడు వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నాము. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు శాంతి ఓదార్పును ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల ఎజ్రా. లిగోపిరెడ్డి చారిటీస్‌లి తరఫున వారి అంత్యక్రియలకు శవ పేటిక ను ఉచితంగా అందించడమైనది .ఈ సందర్భంగా మన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## ప్రభుత్వ పరిపాలనలో నూతన ఒరవడికి శ్రీకారం చు ట్టిన ముఖ్యమంత్రి వైయస్ జగన్: ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు



జుజ్జూరు జూలై 1 ప్రజాపాలన ప్రతినిధి మండల ప రిధిలోని జుజ్జూరు చెన్నారావుపాలెం తదితర గ్రామా లలో జగనన్న సురక్ష క్యాంపులకి స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు ముఖ్య అతిథిగా పా ల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లా డుతూవిప్లవాత్మక సంస్కరణలు చేపట్టడం ద్వారా ప్ర జలకు మరింత చెరువుగా ప్రభుత్వ పరిపాలన విధా నం ఉందన్నారుఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత దేశంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారుగత చంద్రబాబు హయాంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదు జన్మభూమి కమిటీల దోపిడీకి హద్దే లేదని దుయ్యబట్టారుఈ కార్యక్రమం లో ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమ ర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహ నాజ్ బేగం, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, సర్పంచులు కోటి, పత్తిపాటి మల్లికార్జునరావు, వైస్ ఎంపీపీ ఆదాం, నాగుల్ మీరా, ఉప సర్పంచ్ పసు పు లేటి సాయిబాబు, ఎమ్మార్వో, ఎంపీడీవో తదిత రులు పాల్గొన్నారు

## ప్రజల కష్టాలు తీర్చేందుకే భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం: మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట జులై 1 ప్రజా పాలన ప్రతినిధి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధినాయకత్వం చేపట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పట్ట ణంలో 9వ వార్డు తొర్రగుంటపాలెంలో వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వరావు మరియు స్థానిక తెదేపా నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వార్డులో పర్యటించారు. వార్డులోని ప్రజలు తమ స మస్యలను తాతయ్యకి చెప్పుకున్నారుఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూనాలుగేళ్లుగా జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు నరకయాతన పడుతున్నా ర న్నారు నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిపోయా యి చెత్త పన్ను కరెంటు చార్జీలు ఆర్టీసీ చార్జీలు ఇంటి పన్ను పెంచి ప్రజలను పిడిస్తున్నారన్నారు. మహిళల కష్టాలు చూసిన తర్వాత తెలుగుదేశం పార్టీ మహాశక్తి కార్యక్రమాన్ని ప్రకటించిందన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు 1500 ఇస్తాం, దీపం పథకం కింద ప్రతి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉ చిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు, తల్లికి వం దనం పేరుతో పిల్లల చదువు కోసం ఒక్కొక్కరికి రూ .15 వేలు చొప్పున ఇద్దరు పిల్లలు ఉంటే రూ. 30 వే లు ఇస్తామన్నారు, టిడిపి అధికారంలోకి వచ్చిన త ర్వాత 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం, ప్రతి నెల నిరుద్యోగులకు రూ. 3 వేలు ఆర్థిక సాయం అం దిస్తామన్నారు.రానున్న రోజులలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం మని, ప్రజల కష్టాలు తీర్చి అందరి భవిషత్తుకు గ్యారంటీ తెలుగుదేశం మా త్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, వార్డు కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, ఇ ర్రి నరసింహారావు, నకిరకంటి వెంకట్, పేరం సైలేశ్వర రావు, (బుడ్డి), గంజనబోయిన శ్రీను, గుగ్గిళ్ళ శివ త దితరులు పాల్గొన్నారు

## జగనన్న సురక్ష క్యాంపులలో ప్రజలకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్




నందిగామ జూలై 1 ప్రజా పాలన ప్రతినిధి జగనన్న సురక్ష క్యాంపులలో భాగంగా శనివారం ఏర్పాటు చే సిన కార్యక్రమంలో ప్రజలకు కావాల్సినటువంటి అన్ని రకాల సర్టిఫికెట్లను స్థానిక ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ చేతుల మీదగా అందజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దే శించి ఆయన మాట్లాడుతూజగనన్న సురక్ష ను ప్రజ లు సద్వినియోగం చూసుకోవాలన్నారుచంద్రబాబు హయాంలో ప్రజలు సర్టిఫికెట్ల కోసం కార్యాలయాలు చుట్టూ నాయకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉంద న్నారుజగనన్న సురక్ష క్యాంపుల్లో జనన, మరణ, కు ల, ఆదాయ, కుటుంబ, వివాహ దృవీకరణ పత్రాలు, లావాదేవి మ్యూటేషన్, ఆధార్ కు ఫోన్ నెంబర్ అ నుసంధానం, సిసిఆర్సి కార్డులు, కొత్త రేషన్ కార్డు లే దా కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించిన కు టుంబ వివరాలు మార్పులు, చేర్పులు వంటి 11 రకా ల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తున్నారుఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏ ఈ ఫణి శ్రీనివాస్, కౌన్సిలర్లు పాకాలపాటి కిరణ్, తా నూరి రాము, పట్టణ పార్టీ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేం దర్ రెడ్డి, కృపారావు, అచ్చి చినబాబు, సిఐ హనీష్, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, సచివాలయ సి బ్బంది, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# సంతృప్తికర స్థాయిలో సమస్యల పరిష్కారమే సురక్ష

**ఏ ఒక్క లబ్ధిదారుడు సంక్షేమానికి దూరంగా ఉండకూడదు**
**ప్రజా వినతులను తెలుసుకొని సమస్యలను పరిష్కరించండి**
**సురక్ష ధ్రువీకరణ పత్రాల కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అంబటి**



సత్తెనపల్లి: ప్రజాపాలన : గతంలో ఏ ప్రభుత్వం చేయని రీతిలో యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ఏ ఒక్కరూ సంక్షేమానికి దూరం కాకుండా, సంతృప్తికర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే "సురక్ష" కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని రాష్ట్రజల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని మక్కెన ,గుడిపూడి గ్రామాలలో జరిగిన సురక్ష క్యాంపులలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ ఎస్ సురేష్ లు సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ సచివాలయాల నుండి 53 రకాల సేవలను మనం అందిస్తున్నామన్నారు. చిన్నచిన్న లోపాలతో ఈ సేవలు పొందలేని వారి వద్దకే వెళ్లి , వారి వినతలు తెలుసుకొని వారి ధ్రువీకరణ పత్రాలకు అవసరమైన సమాచారం సేకరించి క్యాంపు ల వద్ద ఉచితంగా సంబంధిత పత్రాలను అందించడం సరికొత్త పరిపాలన విధానమన్నారు. ఈ క్యాంపులో తక్షణం పరిష్కారం కాని వాటిని ప్రత్యేకంగా సమయం తీసుకుని నూరు శాతం పరిష్కారం అయ్యేలాగా వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది అధికార గణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . అనంతరం గుడిపూడి గ్రామంలో 286 దరఖాస్తులును వాలంటీర్లు సేకరించగా 286 దరఖాస్తులకు ధ్రువీకరణ పత్రాలను క్యాంపులో మంజూరు చేసి లబ్ధిదారులకు అందించారు. పెద్దమక్కెన గ్రామములో 178 దరఖాస్తులు రాగా 163 మంది లబ్ధిదారులకు ఆయా దృవీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏపీ డి సుధాకర్, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళ విజయభాస్కర్ రెడ్డి, జె సి ఎస్ ఇన్చార్జ్ బొంతు వెంకటరెడ్డి, కట్టా సాంబయ్య, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్, ధూళిపాల పిసిఎస్ అధ్యక్షులు నలబోతు శివన్నారాయణ, గుడిపూడి గ్రామ సర్పంచ్ తిరుపతిరావు, ఎంపిటిసి రోసిరెడ్డి, నాయకులు రామకృష్ణారెడ్డి, వాసు, వేమారెడ్డి, మర్రి పూర్ణయ్య, గుడిపూడి పిఎసిఎస్ అధ్యక్షులు బాపిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఓబయ్య, మార్కు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బస్సు యాత్రను విజయవంతం చేయండి: జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 30: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుజ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మీ భవిష్యత్తుకు మా గ్యారెంటీ అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ నేడు జగ్గంపేట నియోజకవర్గం లో బస్సు యాత్ర ప్రారంభిస్తున్నామని ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించి టిడిపి నాయకులు ఇందులో పాల్గొంటారని తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జగ్గంపేట నియోజకవర్గంలో పలు సంక్షేమ కార్యక్రమాలను చేయడం జరిగింది. దీనిలో భాగంగా నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన జగ్గంపేటలో మోడ్రన్ డిగ్రీ కళాశాల ఆవరణలో గల ప్రదేశములో రెండు కోట్ల రూపాయలతో కాపు కళ్యాణ మండపం మరో రెండు కోట్ల రూపాయలతో ఆడిటోరియం ను పనులు ప్రారంభించడం జరిగింది. తదుపరి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వీటిపై శ్రద్ధతోకపోవడంతో మధ్యలోనే వాటి పనులు ఆగిపోయాయి. మల్లవరం ఎత్తిపోతల పథకం నిమిత్తం గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 132 కోట్ల రూపాయలను కేటాయించి సుమారుగా 9,000 ఎకరాల భూములకు సాగునీరు అందించేందుకు మొల్లేరు మల్లవరం గోవిందపురం గ్రామాలకు త్రాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టారు. వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిన నిర్మాణం ఎక్కడ ఒక్క అడుగు ముందుకు వేయలేదు. అదేవిధంగా గోవిందపురంలో సచివాలయ నిర్మాణాలు తోపాటు జగ్గంపేట పట్టణంలో పలు సంక్షేమ కార్యక్రమాలను తుంగలో తొక్కారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ నాలుగు సంవత్సరాల్లో చేసిన అరాచకాలను ప్రజలకు తెలియజేసేందుకుగాను ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. జగ్గంపేట, గండేపల్లి, గోకవరం మండలాల్లో ఈ బస్సు యాత్ర నిర్వహించనున్నారు దీంతో పాటు రచ్చబండ కార్యక్రమాన్ని గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట లో పరిణయ ఫంక్షన్ హాల్ లో ముగింపు సభ జరుగుతుందని ఈరోజు జరిగే బస్సు యాత్రకు నియోజవర్గం నుండి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వచ్చి విజయవంతం చేయాలని నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తదితరులు పాల్గొన్నారు.

## ఆ నియోజకవర్గంలో గెలుపు కోసం వైసిపి కుట్రలు, బోగస్ ఓట్లపై తిరుపతి ఆర్డీఓను కలిసిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్, ప్రజాపాలన న్యూస్: చంద్రగిరి నియోజకవర్గం నుంచే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మళ్లీ దొంగ ఓటర్ల ప్రక్రియ ప్రారంభించారని, దొంగ ఓట్ల కోసం, ఓటర్లను చంపేస్తారా అని, స్వయంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన కార్యాలయంలో దొంగ ఓటర్లను నమోదు చేయిస్తున్నారని, కోవిడ్ సమయంలో ఎవ్వరిని బయటకు రానివ్వకుండా ఎమ్మెల్యే పిఆర్వో భాస్కర్ నాయుడు ఈ తతంగాన్ని నడిపించారని, భాస్కర్ నాయుడు పై ఎసిబి కేసులు ఉన్నా పిఆర్వో గా నియమించుకుని కుట్రలు పన్నారని, బిసి, ఎస్సీల బూతులు మార్చి ఓటర్లను అయోమయానికి గురి చేశారని, మా సొంత ఊరిలో ఉన్న బూతును తీసుకెళ్లి 4కిలోమీటర్ల అవతల ఉన్న వడ్డేపల్లిలో కలిపేశారని, అలా నియోజకవర్గంలో టీడీపీ సానుభూతి పరులు ఎక్కువగా ఉన్నా బూతులన్నింటిని మార్చేశారని, డోర్ నెంబర్ లేని ఇళ్లలో భారీగా దొంగ ఓట్లు చేర్చారని, ఓటరు నెంబర్ ఒకటే ఉన్నా ఇంటి పేర్లు, తండ్రి పేర్లు మార్చి తిరుపతి ఓటర్లను చంద్రగిరిలో భారీగా చేర్చారని, ఇలాంటి ఓట్లు 9వేలు ఆధారాలతో పాటు దొరికాయని, ఎమ్మార్వో కార్యాలయంలోని కంప్యూటర్ కు ఉన్న పాస్వర్డ్ తో ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఓట్లు తొలగించారని, ఉదాహరణకు బూత్ నెం. 116లో 1160ఓట్లు ఉంటే టిడిపి సానుభూతి పరులైన 335మంది ఓట్లు తొలగించారని, అగరాల పంచాయితీలో 832ఓట్లు ఉంటే 312 ఓట్లు డెలీట్ చేశారని, ఏజీ పల్లెలో బూత్ నెం 122లో 873 ఓట్లు ఉంటే 591 టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగించేశారని, చివరకు రామిరెడ్డిపల్లిలో వైసీపీ అసమ్మతి నేత కుటుంబ సభ్యుల ఓట్లు కూడా తీసేశారని, ఇలా 85శాతం టిడిపి సానుభూతి పరులు ఓట్లు గల్లంతు చేశారని, మొత్తం 18వేల మంది ఓట్లు తొలగిస్తే అందులో 15వేల ఓట్లు టిడిపి సానుభూతి పరులవే ఉ న్నాయని, ఇక డబుల్, త్రిబుల్ ఎంట్రీ ఓట్లు 9 నుంచి 15వేలు ఉన్నాయని, ఓటరు లిస్టులో పేరు తొలగిస్తే ప్రజలను చంపినట్లే కాదా..? ఇది న్యాయమేనా..? ప్రజలను చంపి గెలవాలనుకుంటే నియోజకవర్గ ప్రజలే తగిన గుణపాఠం చెపుతారని, అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఏవిధంగా చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని, సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేసే వరకు పోరాడుతానని, ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘానికి, కలెక్టర్, ఆర్డీవోలకి ఫిర్యాదు చేశానని, ప్రభుత్వం స్పందించకపోతే సుప్రీంకోర్టు వరకు వెళ్లేందుకు సిద్ధంగా ఉ న్నానని, దొంగ ఓట్లతో గందరగోళం సృష్టించినా చంద్రగిరి కోటపై టిడిపి జెండానే ఎగురుతుంది. బోగస్ ఓట్లపై తిరుపతి ఆర్డీఓను కలిసిన అనంతరం చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఈ ఆరోపణలు చేశారు.

## అమ్మఒడి..పేదింట చదువుకు భరోసా: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జులై 1 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను స్వగృ హంలో జగనన్న అమ్మఒడి పథకాన్ని ప్రవేట్ పాఠశా లల విద్యార్థులకు కూడా అందజేస్తున్న సందర్భంగా జగ్గయ్యపేట డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియే షన్ వారు ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సా మినేని ఉదయభానుని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న అమ్మఒడి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పాటు ప్రవేట్ పాఠశాలల విద్యార్థుల తల్లులకు అమ్మ ఒడి అందించడం సం తో షమన్నారు. నాలుగో విడత అమ్మఒడి ద్వారా జగ్గ య్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా 26.95 కోట్ల అం దివ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మైన మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. అనంత రం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుకి కృతజ్ఞతలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,ఎస్టీ విభాగం అధ్యక్షులు బాద్దు నా యక్, జగ్గయ్యపేట డివిజన్ అధ్యక్షులు కొమరగిరి భ రద్వాజ్,గౌరవ అధ్యక్షులు బొల్లా శ్రీనివాస్,కార్యదర్శి షేక్ కాలేషా,కోశాధికారి బోన్నం ప్రతాప్ రెడ్డి,మరియు వివిధ పాఠశాలల అధినేతలు పాల్గొన్నారు.

## చినగార్లపాడులో జగనన్న సురక్ష





కారంపూడి... జులై01... ప్రజాపాలన... ప్రతినిధి :మండలం లో నీ చినగర్లపాడు గ్రామం లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు గ్రామము లో ఏర్పాటుచేసిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ ప్రజలందరూ జగనన్న ప్రభుత్వం లో కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు లబ్ధిదారులను అందర్నీ గుర్తించి పూర్తిస్థాయిలో ధ్రువపత్రాలు ను జారీ చేసుకోవాలన్నారు అనంతరం లబ్ధిదారులకు అవసరమైన ధ్రువపత్రాలు గౌరవ అధికారులు లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో అద్దయ్య తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ ఏ శ్రీరామచంద్రమూర్తి డ్రామా పిడి జోసఫ్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ కీర్తి స్రవంతి కరెంటు ఏఈ కోటేశ్వరరావు ఎంపీపీ మేకల శారద శ్రీనివాసరెడ్డి జె సి ఎస్ కన్వీనర్ అల్లు వెంకటేశ్వర్ రెడ్డి సచివాలయ సిబ్బంది స్థానిక సర్పంచ్ గ్రామ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## "2023 నాటా అవార్డ్ ఇన్ జర్నలిజం ఎక్సలెన్సి" అవార్డ్ ను అందుకున్న కొమ్మినేని శ్రీనివాస రావు




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి జులై 1: "2023 నాటా అవార్డ్ ఇన్ జర్నలిజం ఎక్సలెన్సి" అవార్డ్ ను సీనియర్ జర్నలిస్టు, ఆంధ్ర ప్రదేశ్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు భారతీయ కాల మాన ప్రకారం శనివారం అందుకున్నారు. అమెరికా లోని "డల్లాస్"లో జరిగిన ఒక కార్యక్రమంలో జర్నలిజం రంగంలో ఆయన 46యేళ్ళ విశేష ప్రతిభను గుర్తించి ఈ అవార్డును కొమ్మినేని కి ఉత్తర అమెరికా తెలుగు సమితి ( నాటా) ప్రదానం చేసింది. ఉత్తర అమెరికా తెలుగు సమితి (నాటా) ఆధ్వర్యంలో ఏటా జరిగే తెలుగు ప్రజల ఉత్సవాలను ఈ ఏడాది (2023) అమెరికా లోని డల్లాస్ లోని "డల్లాస్ కన్వెన్షన్ సెంటర్"లో జూన్ 30 నుంచి జులై 2 వరకు నిర్వహిస్తున్న సంగతి తెల్సిందే. 1956 లో కృష్ణా జిల్లా గన్నవరం లో జన్మించిన కొమ్మినేని శ్రీనివాస రావు ఎం.కామ్ వరకు చదువుకున్నారు. 1978 లో ఈనాడు దిన పత్రికతో జర్నలిజం రంగంలో ప్రవేశించారు. "కె.ఎస్.ఆర్.లైవ్ షో"పేరుతో ఎన్.టి.వి, సాక్షి టీవీ ల్లో 14 సంవత్సరాల పాటు 'లైవ్ షో' ను నిర్వహించడం వారి ప్రత్యేకత , సాక్షి టీవీ లో రెండేళ్ల పాటు ఒక్క రోజు కూడా విరామం లేకుండా 'లైవ్ షో' ను నిర్వహించడం గొప్ప విషయం గా చెప్పుకోవచ్చు. ఈనాడు, ఆంధ్ర జ్యోతి, సాక్షి, ఆంధ్ర ప్రభ, సూర్య, గ్రేట్ ఆంధ్ర దిన పత్రికల్లో వేల సంఖ్యలో సామాజిక, రాజకీయ అంశాలపై వ్యాసాలు ప్రచురించ బడ్డాయి. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం సి.రాఘవాచారి ఆంధ్ర ప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ (కాబినెట్ మంత్రి ర్యాంక్) గా నవంబర్ 10, 2022 న నియమించింది. రెండేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగుతారు.

## పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టిన కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి:ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రామ, వార్డు సచివాలయ మహిళా పోలీసుల బదిలీలు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా మహిళా పోలీసుల ( గ్రామ, వార్డు సచివాలయ మహిళ సంరక్షణ కార్యదర్శులు) కు బదిలీల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణకాంత్ ఐపియస్ గారు తెలిపారు. ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 140 మందిని పిలిచారు. ఇందులో 14 మంది హాజరు కాలేదు. 126 మందికి బదిలీల ప్రక్రియ నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామ , వార్డు సచివాలయలలోని ఖాళీలకు అనుగుణంగా ఒక్కొక్కరిని పిలిచి విడియో కాన్ఫరెన్సు హాల్ లో తెర పై చూపించి వారు కోరుకున్న చోటికి బదిలీ చేశారు. వారికి తగిన సమయాన్ని ఇచ్చి గ్రామ , వార్డు సచివాలయాలను ఎంపిక చేసుకునే వీలును జిల్లా ఎస్పీ గారు కల్పించారు.ఈ సందర్భంగా గ్రామ , వార్డు సచివాలయ మహిళా పోలీసులతో జిల్లా ఎస్పీ గారు వ్యాస్ ఆడిటోరియంలో మాట్లాడారు. ప్రభుత్వ నిర్దేశించిన నియమ నిబంధనల మేరకు సినియారిటి ప్రకారం పిలిచి పారదర్శకంగా బదిలీలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో దిశా పోలీస్ స్టేషన్ డిఎస్పి ఐ. సుధాకర్ రెడ్డి, డిపిఓ ఎఓ సురేష్ బాబు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీకి షరీఫ్ అందించిన సేవలు మరువలేనివి: డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జులై 1 ( ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నాడు రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ మన్నన్ షరీఫ్ జన్మదిన వేడుకలు టీడీపీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.షరీఫ్ తో కేక్ కట్ చేయించి డా.చదలవాడ మన్నన్ షరీఫ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తెలుగుదేశం పార్టీకి షరీఫ్ అందించిన సేవలు మరువలేనివని పూలమాల వేసి,శాలువాతో సత్కరించారు.మన్నన్ షరీఫ్ ఇలాగే పార్టీకి సేవలు చేస్తూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో,మానసికోలాసంతో జీవించాలని డా.చదలవాడ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్,షేక్ మాబు,కాంద్రతి సాంబయ్య,మాదిన రసూల్,షేక్ బుడే,మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా డా.చదలవాడ అరవింద బాబును సన్మానించిన అమ్మ సేవా ట్రస్ట్ కమిటీ సభ్యులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూలై 1 (ప్రజా పాలన ప్రతినిధి): డాక్టర్స్ డే ని పురస్కరించుకోని శనివారం నాడు నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అమ్మ సేవా ట్రస్ట్ కమిటీ సభ్యులు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబును పూల దండ వేసి శాలువా కప్పి,మెమొంటోతో డా.చదలవాడను సత్కరించారు.అమ్మ సేవా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ....డాక్టర్ గా డా.చదలవాడ అరవింద బాబు సమాజానికి అందిస్తున్న సేవలు ఉత్తమమైనవని డాక్టర్స్ డే సందర్భంగా డా.చదలవాడను సన్మానించడం డాక్టర్ వృత్తికి ఇచ్చే గౌరవమన్నారు.ఉత్తమ ఆర్థోపెటిక్ గా ఎన్నో ఆపరేషన్లు చేసి రోగులకు మేలైన వైద్య సేవలు అందించారని కొనియాడారు.భగవంతుడు ఉన్నాడో లేడో తెలియదు కానీ అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు వైద్యం చేసి వారిని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా చేసే డాక్టర్లు దేవుడితో సమానమన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ సేవా ట్రస్ట్ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ పొట్టి వెంకటేశ్వర్లు,సెక్రెటరీ వంకాయల ఆంజనేయులు,కోశాధికారి పాటి శ్రీనివాసరావు,కో-ఆర్డినేటర్ పొట్టి అనిల్,సహాయ కార్యదర్శి ఆళ్ళ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్యా అని పెట్టటం దళితబిడ్డలను అవమానపరచటమే

### జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలన దళితుల జీవనానికి నరకయాతనగా మారింది




పల్నాడు జిల్లా . నరసరావుపేట. జూలై 1 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట ఎస్సీ సెల్,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్ ఆధ్వర్యంలో దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని శనివారం నాడు నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుండి ఎస్సీ సెల్ నాయకులు అంబేద్కర్ విగ్రహం దగ్గకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జగన్ రెడ్డి విధ్వంసపాలన పై అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఎస్సీ సెల్ నాయకులు తలపెట్టిన దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ.......జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో 256 మంది దళితుల పై దాడులు చేశారని 30 వేల మంది పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారని ఎస్సీ,ఎస్టీలకు రక్షణ కల్పించే అట్రాసిటీ కేసును జగన్మోహన్ రెడ్డి ఎస్సీ,ఎస్టీలను అనచటానికి ఉపయోగించారని డా.చదలవాడ అరవింద బాబు మండిపడ్డారు. చదువుకొని జ్ఞానవంతులేన దళిత బిడ్డలు దళితులకు జగన్ మోహన్ రెడ్డి చేసిన ద్రోహాన్ని ప్రశ్నిస్తున్నారని దళిత న్యాయమూర్తి పైన,దళిత డాక్టర్లు డాక్టర్ సుధాకర్,డాక్టర్ అచ్చున్నలను చిత్రహింస చేసి చంపేశారన్నారు.దళితులను చంపిన ఎవరేమీ చేయలేరని దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం ను చంపి ఎమ్మెల్సీ అనంతబాబు డోర్ డెలివరీ చేశారని డోర్ డెలివరీ ని చేసిన అనంత బాబు ను జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహిస్తూ పార్టీలోనే కొనసాగిస్తున్నారన్నారు.33 వేల కోట్ల ఎస్సి సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిన ఆర్థిక నేరగాడు జగన్మోహన్ రెడ్డియని ఎద్దేవా చేశారు.దళితులను మేనమామ అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి దళితుల వినాశనాన్ని కోరుకునే కంస మామయని ఆరోపించారు. గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 23 దళిత సంక్షేమ పథకాలను రద్దు చేశారని,గత ప్రభుత్వాలు దళితులకు కేటాయించిన 12 వేల ఎకరాల భూములను బలవంతంగా లాక్కొని దళితులకు మోసం చేశారన్నారు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక దళితులను ఊచకోత కోశారని ప్రశ్నించిన ప్రతి దళిత కంటాన్ని నులిమేశారన్నారు. పల్నాడు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్ మాట్లాడు తూ..........జగన్మోహన్ రెడ్డికి దళితులు అంటే మొదటి నుంచి చిన్న చూపేనని చంద్రబాబు నాయుడు దళితుల విదేశీ విద్యకు అంబేద్కర్ విదేశీ విద్య అని పేరు పెడితే జగన్మోహన్ రెడ్డి అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్యా విధానం అని పెట్టుకోని దళితబిడ్డ అంబేద్కర్ను అవమానించారన్నారు.జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక దళితులకు ప్రాణభయం పెరిగిందని ఎస్సీ కార్పొరేషన్ను నిర్వీర్యం చేసి దళితులను ఆర్థికంగా అనగదొక్కారన్నారు.ప్రశ్నించిన దళిత డాక్టర్లను చిత్రహింసల పాలు చేసి చంపేశారని ఆవేదన చెందారు. జగన్ రెడ్డి దళితులను మేనమామ అంటూ కపట ప్రేమ కురిపిస్తూ దళితుల వినాశనాన్ని కోరుకునే కంసమామలా తయారయ్యారని కొట్ట కిరణ్ మండిపడ్డారు.దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి అంటూ నినాదాలు చేస్తూ జగన్ రెడ్డిని ఓడించకపోతే దళితులకు మనుగడ లేదని జగన్ రెడ్డిని ఓడించాలని దళిత సంఘాలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొట్టా కిరణ్,మానుకొండ జాహ్నవి,చింతిరాల బాలు,గిద్దల వెంకటేశ్వర్లు,జిపి కుమార్,పెరికల రాయప్ప,కూకట్లపల్లి రాజు, కొండేపోగు సునీల్,మల్లవరపు శ్యామ్,కొత్తపల్లి జయరావు,మాతంగి బంగారం,తాళ్లూరి రాజు, మేడ బలిమి వెంకటేశ్వర్లు, సాల్మన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం: చీఫ్ విప్ ముదునూరి



మొగల్తూరు, జూలై 1 (ప్రజాపాలన ప్రతినిధి) :దేశంలో ఎక్కడాలేని విధంగా విద్యారంగంలో ప్రభుత్వం అమలుచేస్తున్న సంస్కరణలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం మొగల్తూరు మండలం పెన్మత్స రంగరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మండలస్థాయి అమ్మ ఒడి కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుమారు 26 కోట్ల రూపాయలు విలువచేసే నమూనా చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నదని మట్టిలో మాణిక్యాలను వెలికితీసి వారిని బాగా చదివించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉందని అన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి కార్యక్రమాలను ప్రవేశపెట్టి నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులు ప్రయోజకులై వివిధ రంగాల్లో స్థిరపడాలనేదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. నేడు అన్ని పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేందుకు అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని డిజిటల్ క్లాస్ రూములు, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. గతంలో 9వ తరగతిలోనికి వచ్చేవరకు పాఠశాలలో బెంచీలు ఉండేవి కావని పాఠ్యపుస్తకాలు దసరానాటికి కూడా అందేవి కాదని నేడు పాఠశాలల ప్రారంభం నాటికే అందించడం విద్యార్థులకు ఎంతో దోహదపడుతున్నాయని ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు విద్యా రంగానికి ఖర్చు చేస్తుందని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఆంధ్ర ప్రదేశ్ వైపు చూస్తున్నాయన్నారు. ప్రభుత్వం విద్యా రంగంలో ఎక్కువ నిధులు ఖర్చు చేస్తుందని విద్యార్థులందరూ ప్రగతి సాధించాలన్నదే దీని ముఖ్యఉద్దేశమని అన్నారు. బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని విదేశాలకు వెళ్లాలనే లక్ష్యంతో చదవాలని విద్యార్థులు బాగా ప్రయోజకులవ్వాలని ఈ సందర్భంగా చీఫ్ ముదునూరి ప్రసాదరాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరుమాని బాపూజీ, సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు మోటుపల్లి భాస్కరరావు, అందే భుజంగరావు, ఎంఈఓ పి. పుష్పరాజ్యం, పాఠశాల హెచ్ఎం వర్ధమాని గౌరీశంకర్ సర్కార్, పలువురు నాయకులు, అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అమలుకాని నవరత్నాలతో మోసం: తోట సీతారామలక్ష్మి



భీమవరం, జూలై 1 (ప్రజాపాలన ప్రతినిధి) :ముఖ్యమంత్రి వైయస్ జగన్ తన ఐ.ప్యాక్ ద్వారా అసత్య ప్రచారాలు, అమలకు నోచుకోని నవరత్న పథకాలతో రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశారని రానున్న ఎన్నికలలో జగన్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పనున్నారని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి అన్నారు. ఎన్నికల ముందు మాటతప్పను మడంతిప్పను అంటూ ఇచ్చిన 40 హామీలలో 39 హామీలను నెరవేర్చ లేదని అధికారం చేపట్టిన జగన్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి సంక్షేమాన్ని, అభివృద్ధిని సర్వనాశనం చేశారని ఆమె విమర్శించారు. వైయస్ జగన్ ప్రకటించిన హామీలలో వైయస్సార్ రైతు భరోసా, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, పెన్షన్ల పెంపు, అమ్మ ఒడి, పేదలందరికీ ఇల్లు, ఫీజు రీ యింబర్స్మెంట్, వైయస్సార్ జలయజ్ఞం, మద్యపాన నిషేధం, వైయస్సార్ ఆసరా, చేయూత తదితర హామీలలో పెన్షన్ల పెంపు మినహా మిగిలిన పథకాలు అమలకు నోచుకోలేదని ఆమె విమర్శించారు. రైతు భరోసాలో 12,500 రూపాయలు చెల్లిస్తామని కేవలం 7,500 రూపాయలు ఇస్తూ రైతులకు పగటిపూట 9 గంటలు కరెంటు ఇస్తామని పగలు, రాత్రి కలిపి 7 గంటలు కూడా కరెంటు ఇవ్వకుండా రైతులను మోసం చేశారని అన్నారు. వైద్య ఖర్చు వెయ్యి రూపాయలు దాటితే ప్రజలందరికీ వైయస్సార్ ఆరోగ్యశ్రీ వర్తింపచేస్తానని మాట ఇచ్చి అధికారం చేపట్టాక ఆరోగ్యశ్రీని కుదించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రైవేట్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ వైద్య ఖర్చులు చెల్లించకుండా పేద ప్రజలకు వైద్యాన్ని దూరం చేశారని విమర్శించారు. ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా అమ్మఒడి వర్తింప చేస్తానని అధికారంలోకి వచ్చాక ఒకరికి మాత్రమే అమ్మఒడి అని మడం తిప్పారని పెన్షన్ల వయసు 65 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు తగ్గించిన 20 లక్షల మందికి లబ్ధి చేకూరవలసి ఉండగా 8 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నారన్నారని ఇల్లు లేని పేదలందరికీ 25 లక్షల పక్కాఇళ్లు నిర్మించి ఇస్తామని తెలిపి ఎటువంటి ఇళ్లు నిర్మించకుండా చంద్రబాబు హయాంలో నిర్మించిన ఇళ్లను కూడా నేటికీ ఇవ్వనందున పేద ప్రజలందరూ జగన్ ప్రభుత్వాన్ని అసహ్యించుకుంటున్నారని అన్నారు. మాట తప్పి మడంతిప్పి రివర్స్ పరిపాలన సాగిస్తున్నారని పరిపాలన చేతకాని జగన్ ను ప్రజలు తిరస్కరిస్తున్నారని చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలలో విస్తృత ప్రచారం పొందుతున్నాయని రానున్నది తెదేపా ప్రభుత్వమేనని ఆమె ధీమా వ్యక్తం చేశారు.


## చంద్రబాబుది పెత్తందార్ల పాలన జగన్మోహన్ రెడ్డిది పేదలపాలన: ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ జులై 1 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని అడవిరావులపాడు తదితర గ్రామాల్లో జ గనన్న సురక్ష క్యాంపులు కార్యక్రమంలో ముఖ్యఅతి థిగా స్థానిక ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలనలో.. విప్లవాత్మక నిర్ణయాలతో దేశానికే ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డన్నారుఏ చిన్న కారణంగా కూడా అర్హులు ప్ర భుత్వ సంక్షేమ పథకాలు కోల్పోకూడదనే జగనన్న సురక్ష క్యాంపులు ఏర్పాటు చేశారన్నారుచంద్రబా బు ది పెత్తందారులు దోచుకునే పాలన వైయస్ జగన్ ది పేదలకు మంచి చేసే పరిపాలన అన్నారుఈ కార్యక్ర మాల్లో వైస్ ఎంపీపీ ఆకుల రంగా, గ్రామ సర్పంచ్ సూ ర వెంకట నరసమ్మ కొండ, మాజీ ఎంపీటీసీ వేల్పుల నాగరాజు, బుగ్గినేని సురేష్ బాబు, మార్కపుడి మేరీ సువర్ణ కుమారి, మార్కపుడి ప్రసాదు, రంగశెట్టి ఆంజ నేయులు, ఎమ్మార్వో, ఎంపీడీవో పాల్గొ న్నారు

## గురు పౌర్ణమి కి ముస్తాబవుతున్న సాయిబాబా ఆలయాలు





కారంపూడి... జులై01 ప్రజాపాలన ప్రతినిధి :మండలంలోని సోమవారం గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయాలు ముస్తాబవుతున్నాయి ఆర్యవైశ్య వీధిలో శ్రీ భగవాన్ సత్య సాయిబాబా దేవాలయం అంకాలమ్మ గుడి సెంటర్లో శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం పిడబ్ల్యూ కాలనీ బాల నాగసాయి దేవాలయం గాజువారిపల్లి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాలు గురు పౌర్ణమి ముస్తాబవుతున్నాయి కమిటీలు వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం సుప్రభాత సేవతో పాటుగా నగర సంకీర్తన ప్రభాత హారతి అనంతరం గణపతి పూజ అభిషేకములు సాయిబాబా వ్రతములు మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం కుల మతాలకు అతీతంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న భక్తులు ప్రజలు వేల సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే


నందిగామ జులై 1 ప్రజాపాలన ప్రతినిధి: జులై ఒకటో తారీకు డాక్టర్స్ డే ని పురస్కరించుకొని పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ వారి




ఆధ్వర్యంలో ఆం ధ్రబ్యాంక్ సందులో గల విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో వెంకటయ్య. డాక్టర్ నరసింహా రావు డా క్టర్ శ్రీనివాస్ డాక్టర్ పాండురంగారావులను సన్మానిం చా రు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ డి కొండ. కా ర్యదర్శి డా క్ట ర్ కే లక్ష్మీకాంత్. ఎర్రం రెడ్డి గాంధీ పు లి పాటి శ్రీనివాస్ రామిరెడ్డి శ్రీధర్ మందడపు సీతారా మయ్య మారం అ మరయ్య మారం సత్యనారాయణ రఘురామిరెడ్డి గో పు సుబ్రహ్మణ్యం నూకవరపు సాం బశివరావు ఆర్ ఎ ల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# షారుఖ్ "జవాన్" ఆడియోకి రికార్డ్ ధర.!

బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం "పఠాన్" తో ఒక్క తాను మాత్రమే కాకుండా మొత్తం బాలీవుడ్ ఇండస్ట్రీనే సెన్సేషనల్ కం బ్యాక్ ని అయితే ఇచ్చింది. ఇక దీనితో నెక్స్ట్ షారుఖ్ ఇతర చిత్రాలపై భారీ హైప్ ని నెలకొల్పుకోగా ఇప్పుడు షారుఖ్ హీరోగా నటిస్తున్న నెక్స్ట్ ప్రాజెక్ట్ "జవాన్" పై మరిన్ని అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ చిత్రంని దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తుండగా ఇది పఠాన్ కన్నా పెద్ద హిట్ అవ్వొచ్చనే బజ్ ఉంది.ఇక ఈ సినిమా ఆడియోకి అయితే భారీ పలికినట్టుగా తెలుస్తుంది. మరి ఈ చిత్రానికి ప్రముఖ ఆడియో లేబుల్ అలాగే నిర్మాణ సంస్థ అయినటువంటి టి సిరీస్ వారు 36 కోట్లకి దక్కించుకున్నట్టుగా తెలుస్తుంది. దీనితో ఇది బాలీవుడ్ లోనే కాకుండా ఇండియన్ సినిమా దగ్గర కూడా ఓ సినిమా ఆడియోకి భారీ ధర అన్నట్టుగా తెలుస్తుంది. మొత్తానికి అయితే షారుఖ్ ఖాన్ కం బ్యాక్ బ్లాస్టింగ్ లెవెల్లో ఉందని చెప్పాలి.




# పవన్ తో ఛాన్స్ కొట్టేసిన 'స్పై' పాప

పవన్ కళ్యాణ్ సుజిత్ దర్శకత్వంలో చేస్తున్న OG సినిమా పై రోజురోజుకు అంచనాలు అమాంతంగా పెరిగిపోతున్నాయి. మాఫియా బ్యాక్ డ్రాప్ లో తెరపైకి రాబోతున్న ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ నెవెర్ బిఫోర్ అనేలా సర్ ప్రైజ్ చేయబోతున్నట్లు ఇదివరకే కొన్ని అప్డేట్ ద్వారా అర్థమయ్యింది. ఇక పవన్ కూడా దర్శకుడిని బాగానే నమ్ముతున్నాడు.పూర్తిస్థాయి లో అతనికి డేట్స్ ఇవ్వడమే కాకుండా ప్రాజెక్టు విషయం లో కూడా పవన్ ఎలాంటి కండిషన్స్ పెట్టకుండా నిర్ణయాలన్ని తనకే వదిలేసినట్లుగా తెలుస్తోంది. నిర్మాత DVV దానయ్య కూడా సుజిత్ పై నమ్మకంతో అతనికి పూర్తిస్థాయి లో ఫ్రీడమ్ ఇచ్చినట్లుగా అనిపిస్తోంది. ఇక సుజిత్ కూడా క్యాస్టింగ్ విషయం లో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు.ఇప్పటికే బాలీవుడ్ నుంచి ఇమ్రాన్ హాష్మీని ఒక పవర్ఫుల్ పాత్ర కోసం తీసుకున్నారు. ఇక అమితాబచ్చన్ కూడా ఒక కీలకమైన పాత్ర లో కనిపించే అవకాశం ఉన్నట్లుగా టాక్ అయితే వినిపిస్తోంది. హీరోయిన్ విషయం లో సుజిత్ ఊహించని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల స్పై సినిమా తో ఆకట్టుకున్న ఐశ్వర్య మీనన్ ఇందులో పవన్ కళ్యాణ్ కు జోడి గా కనిపించే అవకాశం ఉందట.అప్పుడెప్పుడో 2012లో లవ్ స్టోరీ సినిమా లో కనిపించిన ఐశ్వర్య మళ్లీ ఇన్నాళ్ల కు స్పై సినిమా ద్వారా తెలుగు లో దర్శనమిచ్చింది. ఇక ఇప్పుడు పవన్ కళ్యాణ్ సినిమా లో ఛాన్స్ రాబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ సినిమా గనక నిజంగా ఈ బ్యూటీకి దక్కితే మాత్రం తెలుగు ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ బిజీ అవడం పక్కా అని చెప్పవచ్చు.నిఖిల్ తో చేసిన స్పై సినిమా గతవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా అనుకున్నంత స్థాయి లో ఏమీ ఆకట్టుకోలేదు. ఇక అందులో హీరోయిన్ పాత్ర కూడా అంతగా క్లిక్ కాలేదు. అయినప్పటికీ ఇప్పుడు OG సినిమా లో ఒక ఛాన్స్ అందుకోబోతున్నట్లు తెలుస్తోంది. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాలి అంటే అధికారికంగా క్లారిటీ వచ్చేవరకు ఆగాల్సిందే. ఇక ఓజి సినిమాను ఈ ఏడాది డిసెంబర్లోనే విడుదల చేయాలని ప్రణాళికలు రచిస్తున్నారు.



# మరో 111 రోజుల్లో "టైగర్ నాగేశ్వరరావు" హంట్.!




మాస్ మహారాజ రవితేజ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియా చిత్రం "టైగర్ నాగేశ్వరరావు" కోసం తెలిసిందే. మరి కొత్త దర్శకుడు వంశీ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం భారీ హంగులతో అత్యున్నత నిర్మాణ విలువలతో అయితే తెరకెక్కుతుంది. ఇప్పటికే సాలిడ్ హైప్ ని క్రియేట్ చేసిన ఈ చిత్రం ఫస్ట్ లుక్ కే మేకర్స్ సాలిడ్ ప్లానింగ్స్ చేసారు. ఇక ఈ సినిమాపై ఇప్పుడు రిలీజ్ కి సంబంధించి మళ్ళీ క్లారిటీ ఇచ్చారు.మా టైగర్ నాగేశ్వరరావు హంట్ కి అదే రిలీజ్ కి ఇంకా 111 రోజులు మాత్రమే మిగిలి ఉంది అని కన్ఫర్మ్ చేశారు. ఈ అక్టోబర్ 20న ఈ చిత్రం గ్రాండ్ గా రిలీజ్ కాబోతుండగా అప్పటికి కౌంట్ డౌన్ ని అయితే నేటి నుంచి స్టార్ట్ చేశారు. ఇక ఈ చిత్రంలో నపూర్ సనన్ హీరోయిన్ గా నటిస్తుండగా రేణు దేశాయ్ ఓ కీలక పాత్ర చేస్తున్నారు. అలాగే జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.


# పెదకాపు.. మొదటి అస్త్రం సిద్ధం చేసిన శ్రీకాంత్ అడ్డాల




టాలీవుడ్ లో కుటుంబ కథా చిత్రాలు అనగానే టక్కున గుర్తొచ్చే పేరు దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల. అయితే కుటుంబం మొత్తం కూర్చొని చూడగలిగే సినిమాలు తెరకెక్కించి మెప్పించిన శ్రీకాంత్.. కొంతకాలం క్రితం తన పంథా మార్చుకున్న సంగతి తెలిసిందే. నారప్ప లాంటి ఊర మాస్ యాక్షన్ సినిమా ను తెరకెక్కించి సూపర్ హిట్ అందుకున్నారు. తమిళ హిట్ చిత్రం అసురన్ ను టాలీవుడ్ నేటివిటీకి తగ్గట్టు రీమేక్ చేసి.. వెంకీమామ ను ఊర మాస్ హీరో గా చూపించడంతో పాటు మంచి మార్కులే కొట్టేశారు.ఇక ఈ సినిమా తరువాత శ్రీకాంత్ నుంచి వస్తున్న మరో కొత్త చిత్రం 'పెద్ద కాపు'. అలాగే అఖండ లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత మిర్యాల రవీందర్ రెడ్డి తన ద్వారక క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్న చిత్రమిది. టైటిల్ తోనే సినిమా పై మంచి సినీ ప్రియుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా తో రవీందర్ రెడ్డి మేనల్లుడు విరాట్ కర్ణ హీరో గా పరిచయం అవ్వబోతున్నారు. దీంతో ఈ చిత్రం పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇటీవలే ఈ చిత్రం ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. అందులో విరాట్.. హీరో మెటీరియల్ లానే ఆకట్టుకునేలా కనిపిస్తున్నాడు.తాజాగా ఈ సినిమా టీజర్ డేట్ ను ప్రకటించింది మూవీ టీమ్. రేపు జులై 2 మధ్యాహ్నం 12.49కి రిలీజ్ చేయనున్నట్లు తెలిపింది. కామన్ మ్యాన్ పోరాటం చూడటానికి సిద్ధంగా ఉండండి అని వ్యాఖ్య రాసుకొచ్చింది. అలాగే కొత్త పోస్టర్ ను రిలీజ్ చేసింది. చుట్టూ ప్రజలు హీరో కి జై కొడుతున్నట్లు చూపించింది.ఇకపోతే ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్ ను చూస్తుంటే.. పల్లెటూరు లోని ఓ వర్గాని కి హీరో నాయకుడి గా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. పెద్దకాపు 1 టైటిల్ కి.. ఓ సామాన్యుడు సంతకం అనే క్యాప్షన్ మరింత బలాన్ని చేకూర్చిందనే చెప్పాలి. ఆధిపత్యం కోసం కులాల కోసం కొట్టుకొనే ప్రజలు.. వారి పై ఆధిపత్యం చెలాయిస్తున్న రాజకీయ నాయకులు.. మళ్లీ వారి వల్ల బలి అయ్యే ప్రజలు అనే కథాంశం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా రస్టిక్? గా ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్ టైటిల్ ఇంటెన్సా కనిపించింది. ఇంకా ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీత దర్శకుడి గా వ్యవహిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్గా చోటా కే నాయుడు పనిచేస్తుండగా.. ఎడిటర్ గా మార్తాండ్ కే వెంకటేశ్ వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దాదాపు తుది దశకు చేరుకుంది.

# గుంటూరు కారం" షూట్ పై లేటెస్ట్ అప్డేట్.!

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్ గా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న సాలిడ్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రమే "గుంటూరు కారం". మరి రీసెంట్ గానే మేకర్స్ ఓ కొత్త షెడ్యూల్ ని స్టార్ట్ చేయగా దానిని అనుకున్న సమయం కన్నా ముందే ఫినిష్ చేసేసారట. అలాగే ఇక ఈరోజు నుంచి మరో కొత్త లొకేషన్ లో మిగతా షూట్ ని ఆరంభించనుండగా ఈ షూట్ కూడా గాప్ లేకుండా దాదాపు ఈ 20 రోజులు కొనసాగనున్నట్టుగా తెలుస్తోంది. మొత్తానికి అయితే ఈసారి మాత్రం మేకర్స్ పక్కా ప్లాన్ ప్రకారం దూసుకెళ్తున్నారు అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నాడు అలాగే హారిక హాసిని ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.



# ఆ సమస్య నన్ను తీవ్రంగా వేధించింది



హీరోలు మరియు హీరోయిన్స్ తమ స్టార్ డమ్ ను డబ్బును ఎంజాయ్ చేస్తారు అని అంతా అనుకుంటూ ఉంటారు. అయితే వారికి ఉండే సమస్యలు వారికి ఉంటాయి... వారు కూడా తీవ్రమైన డిప్రెషన్ ను ఎదుర్కొంటారు. ఎంతో మంది స్టార్ కిడ్స్ మొదలుకు ని సీనియర్ స్టార్స్ వరకు కూడా డిప్రెషన్ ను ఎదుర్కొన్న సందర్భాలు చాలానే ఉన్నాయి.ఒకానొక సమయం లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా కూడా డిప్రెషన్ ను ఎదుర్కొన్నట్లుగా పలు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చిన విషయం తెల్సిందే. తాజాగా ఒక ఇంటర్వ్యూలో టాలీవుడ్ చందమామ... సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ తాను కూడా డిప్రెషన్ కి గురి అయినట్లుగా పేర్కొంది.చాలా మంది తల్లి అయిన తర్వాత ఏదో ఒక కారణం తో డిప్రెషన్ కి గురి అవుతూ ఉంటారు. ఆ సమయం లో కుటుంబ సభ్యులు వారికి అండగా నిలబడి వారిని మునుపటి మార్గం లోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నించాల్సి ఉంటుంది. కాజల్ అగర్వాల్ కూడా తాను పోస్ట్ పార్టమ్ (ప్రసవానంతర) డిప్రెషన్ ను ఎదుర్కొన్నట్లుగా పేర్కొంది.ఆ సమయం నాకు అత్యంత భారంగా గడిచింది. అప్పుడే నేను ట్రైనర్ సమక్షం లో ఎక్కువ సమయం వర్కౌట్లు చేయడం మొదలు పెట్టాను. అంతే కాకుండా ఇష్టమైన వారితో.. కుటుంబ సభ్యుల తో ఎక్కువ సమయం గడిపేందుకు ప్రయత్నించే దాన్ని. నేను పోస్ట్ పార్టమ్ డిప్రెషన్ తో బాధపడుతున్న సమయం లో నా భర్త గౌతమ్ చాలా మద్దతుగా నిలిచారు. ఆ సమయం లో నా వల్ల ఆయన కూడా చాలా క్లిష్టమైన సమయాన్ని ఎదుర్కొన్నాడు అంటూ కాజల్ అగర్వాల్ చెప్పుకొచ్చింది. ఇక హీరోయిన్ గా కాజల్ అగర్వాల్ రీ ఎంట్రీ ఇచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. బాలయ్య తో కాజల్ ఒక సినిమాను చేస్తోంది. అంతే కాకుండా మరి కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి.

మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతి రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.